జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజలకోసం
కరీంనగర్
జగిత్యాల - రాజన్న సిరిసిల్ల - పెద్దపల్లి
శనివారం 23-8-2025 పేజీలు : 9

పెద్దపల్లి :(మద్యం రిటైల్ షాపులకు లైసెన్సులు జారీ చేసేం దుకు రాష్ట్ర ప్రభుత్వం మూడు మాసాల ముందే గెజిట్ విడుదల చేసింది. గతేడాది కంటే టెండర్ దరఖాస్తు ఫారం ధరను 2 లక్షల నుంచి 3 లక్షల రూపాయలకు పెంచింది. కానీ కొత్త మద్యం షాపులను పెంచలేదు. గతంలో ఉన్న రిటెయిల్ షాపులనే కొనసాగించేందుకు టెండర్లను ఆహ్వానించనున్నది. ఈ నెలాఖరులో, వచ్చే నెల మొదటి వారంలో టెండర్ల నోటిఫికేషన్‌ను విడుదల చేసే అవకాశాలున్నందున జిల్లా ఎక్సైజ్ శాఖాధికారులు సన్నద్ధం అవుతున్నారు. జిల్లాలో రామగుండం మున్సిపల్ కార్పొరేషన్‌తో పాటు పెద్దపల్లి, మంథని, సుల్తానాబాద్ మున్సిపాలిటీ లు, మొత్తం 14 మండలాలు ఉన్నాయి. వీటి పరిధిలో 77 మద్యం రిటైల్ షాపులు నడుస్తున్నాయి. ప్రస్తుతం ఉన్న షాపుల కాంట్రాక్టు గడువు ఈ ఏడాది నవంబర్ 30వ తేదీతో ముగియనున్నది. కొత్త మద్యం షాపులు డిసెంబర్ 1వ తేదీ నుంచి 2027 నవంబర్ 30వ తేదీ వరకు రెండేళ్లపాటు కొనసాగనున్నాయి. ఆలోపు టెండర్ల ప్రక్రియను పూర్తి చేయాలని ప్రభుత్వం ముందస్తుగానే ఈ నెల 19వ తేదీన గెజిట్ విడుదల చేసింది. 2023లో కూడా అప్పటి ప్రభుత్వం ఆగస్టులో టెండర్లను పూర్తి చేసింది. సాధారణంగా మద్యం షాపుల లైసెన్స్ గడువు ముగిసే నెల రోజుల ముందు టెండర్లను ఆహ్వానిస్తారు. గత పర్యాయం నుంచి ముందస్తుగా టెండర్లను ఆహ్వానిస్తున్నారు. స్థానిక సంస్థల ఎన్నికలు సెప్టెంబర్, అక్టోబర్ నెలలో జరగనున్నందున ప్రభుత్వం ముంద స్తుగా టెండర్లను పూర్తి చేయాలని భావిస్తున్నట్లు కనబడుతున్నది.



# మద్యం షాపుల టెండర్లకు సన్నద్ధం

- మూడు నెలల ముందే గెజిట్ విడుదల చేసిన ప్రభుత్వం - దరఖాస్తు రుసుం రూ.3 లక్షలకు పెంపు - జిల్లాలో 77 మద్యం రిటైల్ షాపులు

## హై స్కూల్ విద్యా బోధన పై ప్రత్యేక దృష్టి సారించాలి

జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష

విద్యార్థులకు సులభంగా అర్ధమయ్యేలా పాఠ్యాంశాల బోధన ఉండాలి

విద్యా శాఖ పై సమీక్ష నిర్వహించిన జిల్లా కలెక్టర్



పెద్దపల్లి జిల్లా ప్రతినిధి ,(ప్రజాజ్యోతి), ఆగస్టు-22:

హై స్కూల్ విద్యా బోధన పై ఉపాధ్యాయులు ప్రత్యేక దృష్టి సారించాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు.శుక్రవారం సమీకృత జిల్లా కలెక్టరేట్ లో జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష విద్యా శాఖ పై సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ, జిల్లాలో ప్రాథమిక పాఠశాలలో విద్యార్థుల కనీస విద్యా ప్రమాణాలు పెంపు లక్ష్యంగా పని చేయడంలో గాడిలో పడ్డాయని అన్నారు.

మిగతా 4లో...

## ప్రశాంత వాతావరణంలో వినాయక చవితి ఉత్సవాలను నిర్వహించుకోవాలి

- మెట్ పల్లి డీఎస్పీ అడ్లూరి రాములు - గణేష్ ఉత్సవ కమిటీ నిర్వాహకులతో అవగాహన సదస్సు




కోరుట్ల ఆగస్ట్ 22 ప్రజాజ్యోతి ప్రతినిధి
వినాయక చవితి ఉత్సవాల్లో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరుగాకుండా శాంతియుత వాతావరణంలో జరుపుకొని ఆదర్శంగా ఉండాలని మండల రెవెన్యూ, పోలీసు అధికారులు కోరారు.

మిగతా 5లో...

# పారిశుధ్య నిర్వహణలో జగిత్యాల మున్సిపాలిటీ విఫలం

**- ప్రజల జీవితాలతో చెలగాటం ఆడడం సరికాదు**

**- కాలుష్య నివారణకు చర్యలు చేపట్టాలి - జిల్లా పరిషత్ మాజీ చైర్ పర్సన్ దావ వసంత సురేష్**



**జగిత్యాల టౌన్,ఆగస్టు 22, (ప్రజాజ్యోతి)**
జగిత్యాల పట్టణం గోవిందుపల్లె 6 వ వార్డులో శుక్రవారం రోజు పర్యటించిన జిల్లా తొలి జడ్పీ చైర్ పర్సన్ దావ వసంత సురేష్.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వార్డులో డ్రైనేజీ లు తీయక, ఇంటింటికి చెత్త సేకరణ జరగక జగిత్యాల మున్సిపాలిటీ ఒక మురికి చెత్తాల ఉందని అన్నారు.పట్టణంలో శానిటేషన్ జరగక ప్రజలు రోగాల బారిన పడుతున్నారని,ప్రజల ఆరోగ్యం పై ప్రభుత్వానికి పట్టింపు లేదా అని ప్రశ్నించారు.6వ వర్డ్ లో రోడ్ లు గానీ డ్రైనేజీ వ్యవస్థ సరిగ్గా లేక ప్రజలు చాలా ఇబ్బంది పడుతున్నారని అన్నారు.గోవిందుపల్లె వాగు బారి వర్షాలు కురిస్తే వరదలతో వాగు మునిగిపోయి రాకపోకలకు ఇబ్బంది పడుతున్నారని ప్రభుత్వం వెంటనే స్పందించి వాగు పై హై లెవల్ బ్రిడ్జి నిర్మాణం చేపట్టాలని అన్నారు.వాగు పక్కనే మంచి నీటి బావి ఉండటం వల్ల మంచి నీళ్లు కలుషితం అయి తాగడానికి వీలు లేకుంట ఉందని స్నానాలు చేస్తే చర్మ సంబంధిత వ్యాధులు వస్తున్నాయని అక్కడున్న ప్రజలు అంటున్నారు.వాగు లో జంతు కళేబరాలు ఇండ్లలోని చెత్త చికెన్ సెంటర్ లోని వ్యర్థాలు వాగులో వేయడం వల్ల వాగు కలుషితం అయి వాగు నీళ్లు మోతే చెరువులో కలవడం వల్ల మోతే చెరువు కూడా కలుషితం అవుతుందని దీనిపై ప్రభుత్వం వెంటనే స్పందించి వాగులో ఎలాంటి చెత్త వెయ్యకుండా చర్యలు చేపట్టాలని అన్నారు.ఈ కార్యక్రమంలో నాయకులు చింతల గంగాధర్ నీలి ప్రతాప్ ప్రణయ్ మొగిలి శ్రీను సంపత్ కరుణాకర్ రాజు రమేష్ నరేష్ భూమేష్ తిరుపతి మోహన్ క్రిష్ణ హర్షిత్ మణిదీప్ సతీష్ మోహన్ సోమయ్య సాయి కిరణ్ లక్ష్మీ శారద రాజమణి పాల్గొన్నారు.

# నేడే పోలాల అమావాస్య

**సంతాన సంరక్షణకు సనాతన ఆచారం**

**జగిత్యాల, ఆగస్టు 22, ప్రజాజ్యోతి**
మన సనాతన సంస్కృతిలో ప్రతి వ్రతం, ప్రతి పర్వదినం విశేషమైన అర్థాన్ని కలిగి ఉంటుంది. ఆ వ్రతాలు కేవలం ఆధ్యాత్మిక కృషి మాత్రమే కాక, సామాజిక, వైద్య, వ్యవసాయ, కుటుంబ సంబంధాల పరిరక్షణకు కూడా ఒక ముఖ్యమైన మాధ్యమం. అలాంటి ప్రత్యేక వ్రతాల్లో పోలాల అమావాస్య వ్రతం ప్రత్యేకమైనది. ఇది శ్రావణ మాసం చివరి రోజున, అంటే శ్రావణ బహుళ అమావాస్యనాడు జరుపుకుంటారు. ఈ వ్రతం ముఖ్యంగా సంతానం కలిగించుకోవడానికి, పిల్లల ఆరోగ్యం, కల్యాణం, కుటుంబ సంపద, పితృవరంపరలకు అనుగ్రహం పొందడానికి నిర్వహించబ డుతుంది.పోలాల అమావాస్య రోజున, ముఖ్యంగా ఆడవారు ప్రతి పనిని ప్రొద్దునే ప్రారంభిస్తారు. తల స్నానం చేసి, స్వచ్ఛమైన దుస్తులు ధరిస్తారు. వంటగది శుభ్రం చేసి, ముందుగా వంటగది, ఆవరణలు పరిశుభ్రంగా సిద్ధం చేస్తారు. వ్రత సమయంలో వంటకు ముందే కట్టుబడి, మూడు రకాల పులుసులు, అన్నం, పాయసం, బొండాలు, వడలు, ఐదు రకాల కూరలు, మూడు రకాల రోటి పచ్చళ్ళు, రెండు రకాల పెరుగు పచ్చళ్ళు అమ్మవారికి నైవేద్యంగా సిద్ధం చేస్తారు.ఈ రోజున పిల్లల చల్లగా, ఆరోగ్యంగా ఉండాలని కోరుతూ, పోలాల రూపం తయారు చేస్తారు. చిన్న మట్టితో పొలం లాగి, ఎడ్లను, గోయపొల్లడిని మట్టితో తయారు చేస్తారు.ఇది వ్రతానికి ముఖ్య మైన భక్తి చిహ్నం. ఈ ఆచారం పంటల కోసమే కాక, పిల్లల సంక్షేమం కోసం కూడా నిర్వహించబడింది. ప్రాచీన కాలంలో వ్యవసాయం ప్రధాన వృత్తి కావడంతో, పంటలు బాగా పండేలా, రైతు సంపద పెరగాలా ఈ విధమైన ఆచారాలు ఉండేవి.వ్రతం ప్రారంభానికి ముందుగా గోమయంతో అలికిని చేసుకొని, వరిపిండితో అందమైన ముగ్గు వేస్తారు. ఒక కందమొక్కను ఏర్పాటు చేసి, నాలుగు పసుపుతో కూర్చిన తోరాలు అందిస్తారు. మొదట వినాయకుడిని పూజించి, తరువాత ఆకందమొక్కలోకి మంగళగౌరీ దేవి లేదా సంతానలక్ష్మీ దేవిని ఆవాహన చేసి, షోడశోపచారాలతో అర్చిస్తారు. తదుపరి, తొమ్మిదిపూర్ణం బూర్లుగారు, తొమ్మిదిరకాల కూరగాయలతో చేసిన పులుసును అమ్మవారికి నైవేద్యంగా సమర్పిస్తారు. పరంపరప్రకారం, బహుసంతానవతులైన పెద్ద ముత్తయిదువును పూజించి, కొత్త చీర, రవికల గుడ్డ పెట్టి, నైవేద్యంతో పాటు తొమ్మిది పూర్ణంబూర్లు, ఒక తోరాన్ని సమర్పించి దీవెనలు పొందాలి. తర్వాత ఒక తోరాన్నికందమొక్కకు కట్టి, మరొకను తన మెడలో



కట్టి, మిగిలిన తోరాన్ని చివరి సంతానం మొలలో కట్టాలి. ఇది సంతానం ఆరోగ్యం, ఐశ్వర్యంతో పలు కాలాలపాటు నిలవాలని సూచిస్తుంది.పూర్ణంబూర్లను వాయనంగా ఇవ్వడం ఒక ప్రాచీన నియమం. పూర్ణంబూరె అనగా పూర్ణ గర్భానికి సంకేతం. ఇది స్త్రీకు మాతృత్వం, సంతాన సంపద, భవిష్యత్తులో పిల్లల ఆరోగ్యం, విజయం సూచిస్తుంది. ఇక పసుపుతో చేసిన తోరాలు, ముత్తైదువచే సమర్పించబడటం ద్వారా ఆ దైవిక రక్షణను పొందుతారు.వ్యవసాయం కలిగిన కుటుంబాలు ఎద్దులను పూజిస్తారు. వ్యవసాయం లేకపోవడం వల్ల ఎద్దు బొమ్మలు మట్టితో చేసి పూజ చేస్తారు. ఇది పంటలు బాగా పండాలని, ఎద్దులు ఆరోగ్యంగా ఉండాలని ఆశిస్తూ, గ్రామీణ ఆచారంలో ప్రముఖంగా ఉంటుంది. గ్రామాల ప్రజలు 'పోలాంబ' అనే పేరుతో అమ్మవారిని ఆరాధించి, ఆమె ఇష్టమైన నైవేద్యాలు, చీరలు సమర్పిస్తారు. ఒక వ్రత కథ ప్రకారం, ఒక కుటుంబంలో ఏడుగురు కుమారులు, వారంతా పెళ్లి చేసుకున్న తర్వాత, ఏడవ కుమారుడి పిల్లవాడు పోలాల అమావాస్య రోజున చనిపోతాడు. ఆరు సంవత్సరాల పాటు ఆ సంఘటన జరుగుతుంది. చివరికి ఆ తల్లి భుజంలో మృత బాలుడిని తీసుకొని, భగవంతులను ఆరాధిస్తే, అంతా శుభం కలుగుతుంది. మృతులు కూడా లేచి వస్తారు. ఈ కథ వ్రతం శ్రద్ధగా చేయకపోతే, కుటుంబంలో కష్టాలు వచ్చే అవకాశం ఉందని సూచిస్తుంది. శ్రావణమాసంచి వరిఅమావాస్యనాడు వ్రతం చేయడం ద్వారా, గోమయంతో అలిక, వరిపిండితో ముగ్గు, వినాయకుని, మంగళగౌరీ సంతానలక్ష్మీ పూజ, పూర్ణంబూర్లు, పులుసులు, కూరలు, వడ, బొండలు, పాయసం నైవేద్యం, పసుపుతో కట్టిన తోరాలు కందమొక్కకు, మెడకు, సంతానం మొలలో కట్టడం, ఎద్దులు లేదా మట్టి బొమ్మల పూజ ఇవన్నీ పిల్లల సుఖం, కుటుంబ ఐశ్వర్యం, పంటల సుసంపన్నత కోసం ఆచరిస్తారు. సనాతన ధర్మంలో ప్రతి వ్రతం కేవలం ఆధ్యాత్మిక కర్తవ్యం కాదు. అది కుటుంబ పరిరక్షణ, పిల్లల సంక్షేమం, వ్యవసాయ సంపద, పితృదేవతల ఆశీస్సులు పొందే ఒక శ్రద్ధా విధానం. పోలాల అమావాస్య గ్రామీణప్రాంతా ల్లోరైతు కుటుంబాల్లో, సంతాన సంపదకు కీర్తిప్రదమైనది. పిల్లల భవిష్యత్తు, కుటుంబ ఐశ్వర్యం, సంతాన రక్షణ కోసం ప్రతి స్త్రీ ఈ వ్రతాన్ని శ్రావణ అమావాస్యనాడు తప్పక ఆచరించాలి. ఈ వ్రతం ద్వారా సంప్రదాయం, భక్తి, కుటుంబ పరిరక్షణ, వ్యవసాయ ఆనందం, దేవతల అనుగ్రహం కలుగుతుంది.

## శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే కఠిన చర్యలు

**పట్టణ సిఐ కరుణాకర్**




జగిత్యాల పట్టణంలో గణేష నవరాత్రి ఉత్సవాల నేపథ్యంలో పట్టణానికి చెందిన 27 మందిని అర్బన్ తహసిల్దార్ రామ్మోహన్ ముందు బైండోవర్ చేసినట్లు తెలిపిన పట్టణ సీఐ కరుణాకర్ ఇందులో 10 మంది డీజే నిర్వాహకులు, 10మంది సమస్యలు సృష్టించే వారు, 7గురు రౌడీషీటర్లను తహసిల్దార్ ముందు హాజరు పరచామని నిబంధనలు అతిక్రమించి శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపిన సీఐ కరుణాకర్.

## శివగాయత్రి అనాథ ఆశ్రమంలో మెగాస్టార్ చిరంజీవి జన్మదిన వేడుకలు

**జగిత్యాల టౌన్,ఆగస్టు 22, (ప్రజాజ్యోతి)**



జగిత్యాల చిరంజీవి యువత ఆధ్వర్యం లో శ్రీ పద్మ విభూషణ్ మెగాస్టార్ చిరంజీవి పుట్టినరోజు జగిత్యాల చిరంజీవి యువత సిల్వర్ జూబ్లీ వేడుకలు, శివగాయత్రి అనాథ ఆశ్రమం లో, కేకు కట్ చేసి వృద్ధులకు పండ్ల పంపిణీ చేసి చాలా ఘనంగా నిర్వహించారు.ఈ వేడుకలో జగిత్యాల జిల్లా చిరంజీవి యువత ఫౌండర్ మరియు అధ్యక్షులు ఎండీ పాషా (బిపి), జిల్లా వైస్ ప్రెసిడెంట్ నాగుల శ్యామ్ గౌడ్, జగిత్యాల టౌన్ ప్రెసిడెంట్ వొద్నాల రాజేష్, జగిత్యాల వైస్ ప్రెసిడెంట్ మఠం వీరప్రసాద్ డైరెక్టర్ చిన్న గంగాధర్, మాతంగి రాజు,ఆశ్రమ నిర్వాహకులు రంగు రాజయ్య, రోహిణి అభిమానులు పాల్గొన్నారు.

## డివిజన్ రెడ్డి సంఘాల జయంతి వేడుకలు

**మెట్‌పల్లి ప్రతి నిధి, ఆగస్టు 22, ప్రజాజ్యోతి:**



పట్టణంలోని డివిజన్ రెడ్డి సంఘాల ఆధ్వర్యంలో రెడ్డి హాస్టల్ వ్యవస్థాపకులు శ్రీ రాజ బహదూర్ వెంకటరామా రెడ్డి జయంతి నీ ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మెట్ పల్లి పట్టణంలోని ఆయన విగ్రహానికి మెట్ పల్లి డివిజన్ రెడ్డి సంఘాల తరఫున శుక్రవారం ఆయనకు విగ్రహానికి పూలమాలలు వేసి జయంతి వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అల్లూరి మహేందర్ రెడ్డి, తిప్పిరెడ్డి అంజిరెడ్డి, పీసు రాజేందర్ రెడ్డి, ప్రసాద్ రెడ్డి , అంజయ్య రెడ్డి , రవీందర్ రెడ్డి , గంగాధర్ రెడ్డి ,విజయ్ రెడ్డి , శంకర్ రెడ్డి,చిరంజీవి రెడ్డి,మోహన్ రెడ్డి, రాఘవేంద్ర రెడ్డి ,రాకేష్ రెడ్డి,ఏనుగు శ్రీనివాస్ రెడ్డి తదితరులు రెడ్డి సంఘం నాయకులు పాల్గొన్నారు

## 1 కోటి 30 లక్షలతో అభివృద్ధి పనులకు భూమిపూజ చేసిన ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్

**రాయికల్, ఆగస్టు 22, (ప్రజాజ్యోతి)**



రాయికల్ మండలం లో పల్లెల్లో పనుల జాతర కార్యక్రమంలో భాగంగా ఆలూరు, వీరాపూర్,ధర్మాజీ పెట్,తాట్లవాయి, దావన్ పల్లి,వస్తాపూర్, చింతలూరు,బోర్నపల్లి గ్రామాల్లో 1 కోటి 30 లక్షలతో సీసీ రోడ్లు,డ్రైనేజీ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసిన జగిత్యాల శాసనసభ్యులు డా సంజయ్ కుమార్.అనంతరం పనుల జాతర కార్యక్రమంలో భాగంగా ఆయా గ్రామాల్లో పారిశుధ్య కార్మికులు, ఎక్కువ పని దినాలు ఉన్న ఉపాధి హామీ కూలీలను సత్కరించారు.రాయికల్ మండలం ధర్మాజీ పెట్ లో మ్యాకల సరస్వతి రాజిరెడ్డి ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనులను పరిశీలించారు. వస్తాపూర్ గ్రామానికి చెందిన రామావత్ లత మోతీలాల్ గార్ల ఇందిరమ్మ ఇంటి నిర్మాణానికి భూమిపూజ చేసిన జగిత్యాల శాసనసభ్యులు డా సంజయ్ కుమార్.ఈ కార్యక్రమంలో మండల,గ్రామ నాయకులు,అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## నూతన అధ్యక్షుడికి సన్మానం

కొడిమ్యాల,ఆగస్ట్ 22,(ప్రజాజ్యోతి):



నూతనంగా ఎన్నికైన విశ్వ బ్రాహ్మణ క్రర పని సంఘం మండల అధ్యక్షుడు పోనుగంటి ఆంజనేయులును సర్వంచుల ఫోరం మాజీ అధ్యక్షుడు పుణుగోటి కృష్ణారావు హిమ్మత్రావుపేట గ్రామంలో శుక్రవారం శాలువతో సన్మానించారు.ఈ కార్యక్రమంలో నాయకులు పోలు రాజేందర్,ఆకునూరి మల్లయ్య,ఆరే లింగయ్య,పడగల దేవయ్య, చరణ్ రావు,సాగర్,విశ్వబ్రాహ్మణ సంఘ సభ్యులు చంద్రగిరి,స్వామి,జలంధర్,రాజేశం,గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## మెగాస్టార్ చిరంజీవి జన్మదిన వేడుకలు

కోరుట్ల ఆగస్ట్ 22 ప్రజాజ్యోతి ప్రతినిధి



మెగాస్టార్ చిరంజీవి జన్మదిన వేడుకలను కోరుట్ల జనసేన పార్టీ నాయకులు శుక్రవారం ఘనంగా నిర్వహించారు. మెగాస్టార్ చిరంజీవి జన్మదినం పురస్కరించుకొని కోరుట్ల నియోజకవర్గ జనసేన పార్టీ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో చిరంజీవి,పవన్ కళ్యాణ్ అభిమానులు స్వచ్ఛం దంగా రక్తదానం చేశారు. మెగాస్టార్ చిరంజీవి వీరభిమాని నేరెళ్ళ రమేష్ ప్రతి జన్మదిన వేడుకలకు రక్తదానం చేస్తూ అందరికి ఆదర్శప్రాయంగా నిలిచి పలువురి ప్రశంసలు అందుకున్నారు. అనంతరం జనసేన పార్టీ కార్యకర్తలు, అభిమా నులు కేక్ కటింగ్ చేసి, పండ్ల వితరణ చేశారు. ఈ కార్యక్రమంలో కోరుట్ల నియోజకవర్గ జనసేన పార్టీ నాయకులు రమేష్, సాయి కృష్ణ, అనిల్, దాసోహం సురేష్, విజయ్, కరుణకర్, అభినవ్, శశి, జంపయ్య, మహేష్, భాస్కర్, అభిమానులు పాల్గొన్నారు.

## అన్నపూర్ణ అమావాస్య అన్నప్రసాద సేవ

కోరుట్ల ఆగస్ట్ 22 ప్రజాజ్యోతి ప్రతినిధి



సనాతన ధర్మ ప్రచార సమితి, కోరుట్ల వారి ఆధ్వర్యంలో శుక్రవారం అమావాస్య సందర్భంగా నిర్వహించిన "అన్నపూర్ణ అమావాస్య అన్నప్రసాద సేవ" కార్యక్రమం విజయవంతంగా జరిగింది. ముందుగా గోపూజ, అన్నపూర్ణ దేవి పూజ అనంతరం జరిగిన అన్న సంతర్పణలో పట్టణం నలుమూలల నుండి భక్తులు పెద్ద సంఖ్యలో వచ్చి పాల్గొన్నారు. శృంగేరి శారదా పీఠ ఆస్థాన పౌరాణికులు బ్రహ్మశ్రీ డాక్టర్ గర్రెపల్లి మహేశ్వర్ శర్మ నేతృత్వంలో స్థానిక అర్చకులు భానుమూర్తి, దివాకర్ శర్మ వేదోక్తంగా పూజలు నిర్వహించారు. సుమారు 1200 మంది భక్తులు అన్నప్రసాదం స్వీకరించి పుణ్యఫలాన్ని పొందారు. ఈ సందర్భంగా సమితి నిర్వాహకులు మాట్లాడుతూ సనాతన భారత సంప్రదాయంలో భాగంగా పితృదేవతల సంతృప్తి, సమాజంలో భక్తి భావం పెంపొందించే ప్రయత్నంలో ఇలాంటి కార్యక్రమాలు ప్రతి అమావాస్య రోజున కొనసాగుతాయన్నారు. ఈ సేవా కార్యక్రమం విజయవంతం కావడానికి సహకరించిన దాతలకు, సభ్యులకు, సేవలో పాల్గొన్న భక్తులు,కార్యకర్తలకు నిర్వాహకులు కృతజ్ఞతలు తెలిపారు. మున్ముందు మరింత పెద్ద స్థాయిలో ఈ అన్నప్రసాద సేవ కొనసాగించాలనే సంకల్పాన్ని ఈ సందర్భంగా సమితి ప్రకటించింది. ఈ కార్యక్రమంలో సనాతన ధర్మ ప్రచార సమితి అధ్యక్ష కార్యదర్శులు మంచాల జగన్, బట్టు హరికృష్ణ, అన్న ప్రసాద సేవ చైర్మన్ వనపర్తి చంద్రమోహన్, కన్వీనర్ గంప శివకుమార్, నిర్వాహకులు మంచాల రమేష్, వొటారి చిన్నరాజన్న, అందె శివ ప్రసాద్,పల్లెర్ల మహేందర్, కంటం సదాశివ్, మంచాల రాజలింగం, శ్రీపతి రమేష్, కట్కం రంజిత్, సాడిగె మహేష్, కొండబత్తిని అనంత కృష్ణప్రసాద్ పాల్గొన్నారు.

# గణేష్ నవరాత్రి ఉత్సవాలు ప్రశాంత వాతావరణంలో భక్తిశ్రద్ధలతో జరుపుకోవాలి

### డిఎస్పి రఘు చందర్

జగిత్యాల టౌన్,ఆగస్టు 22, (ప్రజాజ్యోతి)



జగిత్యాల జిల్లా కేంద్రంలోని పట్టణ పోలీస్ ఆధ్వర్యంలో పట్టణ గణేష్ మండప నిర్వాహకులకు గణేష్ నవరాత్రి ఉత్సవాల గురించి విధి నిర్వహణలపై అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా డిఎస్పి రఘు చందర్ మాట్లాడుతూ గణేష్ నవరాత్రి ఉత్సవాలు భక్తిశ్రద్ధలతో ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని గణేష్ మండపాల వద్ద సీసీ కెమెరాలు అమర్చుకోవాలని డిజె సౌండ్లతో మండపంలో పెట్టకూడదని అలా పెట్టుకోవడం వల్ల ప్రజలకు ఇబ్బంది కలుగుతుందని,వినాయకుని నిమజ్జన శోభాయాత్ర రోజున శాంతియుత వాతావరణంలో నిమర్జనం చేసుకోవాలని.ప్రతి ఒక్క మండప ఉదయం నుండే గణేష్ ని శోభాయాత్ర జరుపుకోవాలని అలా చేసుకోవడం వలన ప్రజలు భక్తులు గణేశుని శోభాయాత్రను చూడగలుగుతారని.అర్ధరాత్రి కావడం వలన భక్తులు గాని ప్రజలు గాని ఉండలేక పోతారని అందుగ్గాను ముందుగానే శోభయాత్ర నిర్వహించుకోవాలని,ఈ సందర్భంగా వారు కోరారు. తొమ్మిది రోజులపాటు జరిగే గణేష్ నవరాత్రి ఉత్సవాలలో ఇలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా జిల్లా పోలీస్ ఆధ్వర్యంలో కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేయడం జరిగిందని పట్టణ ప్రజలు మండప నిర్వాహకులు సహకరించాలని కోరారు.ఈ సమావేశంలో పట్టణ సీఐ కరుణాకర్, ట్రాఫిక్ ఎస్ఐ మల్లేష్ పట్టణ ఎస్ఐలు, పట్టణ గణేష్ మండప నిర్వాహకులు వివిధ పార్టీల నాయకులు పాల్గొన్నారు.

## పల్లెల అభివృద్ధి ప్రభుత్వ లక్ష్యం : ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం

కొడిమ్యాల,ఆగస్ట్ 22,(ప్రజాజ్యోతి):




పల్లెల అభివృద్ధి ప్రభుత్వ లక్ష్యమని ఈ నేపధ్యంలోనే గ్రామాల్లో పనుల జాతరతో అభివృద్ధి పనుల ప్రారంభం కార్యక్రమాలకు శ్రీకారం చుడుతున్నామని ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం అన్నారు.పనుల జాతర-2025 లో భాగంగా శుక్రవారం కొడిమ్యాల మండలం చెప్యాల,అప్పారావుపేట గ్రామాలలో పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గ్రామాలు అభివృద్ధి పథంలో నడిచినప్పుడే దేశ పురోగతి సాధిస్తుందని పేర్కొన్నారు.పనుల జాతరలో భాగంగా రాష్ట్రంలో 2,199 కోట్ల నిధులతో ఇందిరా మహిళా శక్తి,ఉపాధి భరోసా పథకాల క్రింద పశువుల పాకలు,గొర్రెల షెడ్లు,కాంపోస్ట్ గుంతలు, కోళ్ల ఫారాలు,పొలం బాటలు,నర్సరీల పెంపకం,జలనిధి ,గ్రామ పంచాయతీలు,అంగన్వాడీ భవనాలు,పలు సంక్షేమ కార్యక్రమాలు చేపడుతున్నామని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎంపిడీఓ స్వరూప,మార్కెట్ కమిటీ ఉపాధ్యక్షుడు గడ్డం జీవన్ రెడ్డి,నాయకులు చిలువేరి నారాయణ,గోగూరి మహిపాల్ రెడ్డి, గాజుల అజయ్, గోల్కొండ రాజు,సునీల్ రెడ్డి,ప్రశాంత్ రెడ్డి,మ్యాకల మల్లేశం,కదారి మల్లేశం,మల్లా రెడ్డి,నోముల తిరుపతిరెడ్డి, అయిలయ్య, నర్సయ్య,అంజయ్య,శ్రవణ్,నాగార్జున,ప్రసాద్,రాజమల్లు,సత్యం,నవీన్ తదితరులు పాల్గొన్నారు.

## శివ మార్కండేయ కోటి నవదుర్గ ఆలయ కమిటీ నియామకం

కోరుట్ల ఆగస్ట్ 22 ప్రజాజ్యోతి ప్రతినిధి



పద్మశాలి కులోన్నతి సంక్షేమ సంఘ ఆధ్వర్యంలోని శ్రీ శివ మార్కండేయ కోటి నవదుర్గ దేవాలయ కమిటీని పద్మశాలి కులోన్నతి సంక్షేమ సంఘం అధ్యక్షులు గుంటుక ప్రసాద్, కార్యవర్గం ఆధ్వర్యంలో శుక్రవారం ఏర్పాటు చేశారు. ఆలయ కమిటీ చైర్మన్ గా జిల్లా ధనుంజయ్, డైరెక్టర్లుగా అందె రాజేంద్రప్రసాద్, ఆడెపు నరేష్, కటుకం రవి కుమార్, అందె సురేష్, రుద్ర సురేష్ లను నియమించారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ చైర్మన్ జిల్లా ధనుంజయ్ మాట్లాడుతూ తన మీద నమ్మకంతో ఆలయ కమిటీ చైర్మన్ గా నియమించిన సంఘ అధ్యక్షులు, కార్యవర్గానికి, సంఘ నాయకులకు, కుల పెద్దలకు, శాశ్వత సభ్యులకు, భక్తులకు కృతజ్ఞతలు తెలిపారు. ఆలయంలో జరిగే కార్యక్రమాలు, ఉత్సవాలు, పండగలు నిర్వహిస్తూనే ఇంకా కొత్తగా ఉత్సవాలు, పలు అభివృద్ధి కార్యక్రమాలు మా ఆలయ కమిటీ సహకారంతో చేపడుతామని అన్నారు. ఈ కార్యక్రమంలో పద్మశాలి కులోన్నతి సంక్షేమ సంఘ ప్రధాన కార్యదర్శి బండ్ల రవికుమార్, ఉపాధ్యక్షులు కటుకం వినయ్ కుమార్, సహాయ కార్యదర్శి గోసికొండ కుమారస్వామి, కోశాధికారి అందె రాజ్ కుమార్, కార్యవర్గ సభ్యులు ఎక్కలదేవి రా%శీ%చందర్, అంగరి రామకృష్ణ, చెన్న శ్రీనివాస్, నల్ల ప్రశాంత్, పడాల గణేష్, గాజుల మధు, పద్మశాలి యువత అధ్యక్షులు జక్కుల ప్రవీణ్ కుమార్, ప్రధాన కార్యదర్శి చింతకింది ప్రేమ్ కుమార్, ఉపాధ్యక్షులు బండి సురేష్, సహాయ కార్యదర్శి రాడం మహేందర్, కోశాధికారి రుద్ర విఘ్నేష్, కార్యవర్గ సభ్యులు గాజెంగి మనీష్, కస్తూరి కళాధర్, కటుకం శివకుమార్, బైరి ఆనంద్, బాసని రాజు, దైవశెట్టిలు అల్లే లక్ష్మీనారాయణ, వంగరి గణేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్న వృద్ధుడు



మల్యాల,ఆగస్టు 22, (ప్రజా జ్యోతి: జీతం పై విరక్తి చెంది ఉరి వేసుకుని వృద్ధుడు ఆత్మహత్య చేసుకున్న ఘటన మల్యాల లో శుక్రవారం చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. మల్యాల గ్రామానికి చెందిన బైరి బీరయ్య కూలి పని చేసుకుంటూ జీవనం కొనసాగించేవాడు. అతని భార్య కొన్ని సంవత్సరాలుగా మతి స్థిమితం కోల్పోయి బాధపడుతుండగా బీరయ్య ఆరోగ్యం కూడా సహకరించ్ కపోవడంతో కుటుంబ ఆర్థిక పరిస్థితి సరిగా లేక తనలో తాను కుమిలిపోయి జీవితంపై విరక్తి చెంది ఇంటిలో తాడుతో ఉరివేసుకొని మృతి చెందాడు. అతని కొడుకు అయినా బైరి రాయమల్లు ఇచ్చిన దరఖాస్తు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు మల్యాల ఎస్ఐ నరేష్ కుమార్ తెలిపారు.

# దశాబ్దంలో భారత ఆర్థిక అభివృద్ధి - సంఖ్యల్లో బలం, సంస్కరణల్లో శక్తి

**గొల్లపల్లి, ఆగస్టు 22, 2025 -ప్రజా జ్యోతి**
గత పది సంవత్సరాల్లో భారత ఆర్థిక వ్యవస్థ అత్యంత ప్రాముఖ్యత కలిగిన మార్పులను అనుభవించింది. ప్రపంచ వ్యాప్తంగా యుద్ధాలు, ఆర్థిక సంక్షోభాలు, మహమ్మారి వంటి తీవ్ర సవాళ్ల మధ్యనూ మన దేశం స్థిరమైన వృద్ధిని సాధించింది. 2015%-%2025 మధ్యకాలంలో చోటుచేసుకున్న ఆర్థిక అభివృద్ధి కథనాన్ని పరిశీలిస్తే, సంఖ్యల్లో స్పష్టత, విధాన సంస్కరణల్లో ధైర్యం, డిజిటల్ విప్లవంలో వేగం అన్నీ మన ముందుకు వస్తాయి. జిడిపి వృద్ధి వైపు చూస్తే, 2024%-%25 ఆర్థిక సంవత్సరంలో నిజ ధరల వద్ద 6.5% వృద్ధి నమోదై, నామమాత్ర జిడిపి ?330 లక్షల కోట్లను దాటింది. నాల్గవ త్రైమాసికంలో 7.4% వృద్ధి నమోదవడం భారత ఆర్థిక వ్యవస్థకు కొత్త బలం చేకూర్చింది. ఇది వినియోగ డిమాండ్, పెట్టుబడులు, సేవల రంగం మళ్లీ ఉత్సాహం సంతరించుకున్నాయని చూపిస్తుంది. ఎగుమతుల వైపు దేశం రికార్డు స్థాయికి చేరింది. 2024%-%25లో సరకు మరియు సేవల సమిష్టి ఎగుమతులు %వి%825 బిలియన్లను దాటాయి. 2025%-%26లో %వి%900 బిలియన్లు దాటే అవకాశముందని ప్రభుత్వం అంచనా వేస్తోంది. ఇది గ్లోబల్ వాణిజ్యంలో భారత్ స్థానం బలపడుతున్న సంకేతం.ప్రస్తుత ఖాతా సమతుల్యంలో కూడా ఆశాజనక పరిస్థితులు ఏర్పడ్డాయి. 2024%-%25లో ప్రస్తుత ఖాతా లోటు జిడిపిలో కేవలం 0.6% మాత్రమే కాగా, 2025 జన%-%మార్చి త్రైమాసికంలో %వి%13.5 బిలియన్ల అధిక్యం నమోదు కావడం గర్వించదగిన విషయం. ఇది ఎగుమతుల బలం, సేవల ఆదాయం, ప్రవాస భారతీయుల రిమిటెన్సుల వలన సాధ్యమైంది.విదేశీ మారక నిల్వలు మన ఆర్థిక రక్షణ గోడగా నిలిచాయి. 2025 జూలై చివరి వారానికి %వి%698 బిలియన్లకు చేరిన రిజర్వులు సుమారు 11 నెలల దిగుమతి ఖర్చును భరించగలవు. ఈ నిల్వలు గ్లోబల్ మార్కెట్లో షాక్‌లను ఎదుర్కొనే శక్తిని ఇస్తున్నాయి.డిజిటల్ విప్లవం భారత ఆర్థిక కథనంలో కొత్త అధ్యాయాన్ని రాసింది. %ఖు×% రూపంలో భారత్ ప్రపంచానికి మార్గదర్శకత్వం వహిస్తోంది. 2025 జూలైలో ఒక్క నెలలోనే 19.47 బిలియన్ లావాదేవీలు, ?25 లక్షల కోట్ల విలువతో రికార్డు నెలకొల్పింది. 2024%-%25 ఆర్థిక సంవత్సరంలో మొత్తం 185 బిలియన్ ట్రాన్సాక్షన్లు నమోదవడం డిజిటల్ చెల్లింపుల లోతును స్పష్టం చేస్తోంది. ఆర్థిక సమావేశన్ వైపు జన ధన్-ఆధార్-మొబైల్ (%జీూవీ%) నిర్మాణం కోట్లాది మందిని బ్యాంకింగ్ వ్యవస్థలోకి తీసుకువచ్చింది. డైరెక్ట్ బెనిఫిట్ ట్రాన్స్‌ఫర్ (%ణదీ%) వల్ల లీకేజీలు తగ్గి ప్రయోజనాలు నేరుగా లబ్ధిదారులకు చేరాయి. ఇది పేదరిక నిర్మూలనలో గణనీయ ఫలితాలను ఇచ్చింది. పన్ను సంస్కరణల్లో జీఎస్టీ అమలు తర్వాత కేంద్ర%-%రాష్ట్రాల మధ్య పన్ను పంచకోత సులభమై, లాజిస్టిక్ ఖర్చులు తగ్గాయి. పన్ను ఆదాయం పెరిగి ప్రభుత్వానికి మరింత పెట్టుబడులు పెట్టే అవకాశం దక్కింది. పారిశ్రామిక%-%వసతుల రంగాల్లో నేషనల్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ పైప్‌లైన్ ద్వారా రహదారులు, రైల్వేలు, విమానాశ్రయాలు, పునరుత్పాదక శక్తి ప్రాజెక్టులు వేగంగా అభివృద్ధి చెందాయి. గ్రీన్ ఎనర్జీ సామర్థ్యంతో భారత్ అంతర్జాతీయ వేదికపై గుర్తింపు పొందింది.బ్యాంకింగ్ వ్యవస్థలో చెడు రుణాల సమస్యను తగ్గించడానికి %×దీజ% చట్టం, ఆర్బిఐ పర్యవేక్షణ సంస్కరణలు కీలకంగా మారాయి. క్రెడిట్ ఫ్లో పెరగడం, ఈక్విటీ మార్కెట్ విస్తరణ పెట్టుబడిదారుల విశ్వాసాన్ని పెంచాయి. ద్రవ్యోల్బణం నియంత్రణలో ఆర్బిఐ విధానం విజయవంతమైంది. 2%-%6% పరిధిలోనే సగటు ద్రవ్యోల్బణం కొనసాగి ప్రజలపై ఒత్తిడి తగ్గింది. ఆహార ద్రవ్యోల్బణం తరచూ పెరిగినా, మొత్తం ద్రవ్యోల్బణం స్థిరంగా ఉంది.సామాజిక%-%ఆర్థిక సూచీల్లోనూ భారత్ పురోగతి సాధించింది. నితి ఆయోగ్ గణాంకాల ప్రకారం 2013%-%14 నుంచి 2022%-%23 మధ్య 24.8 కోట్లు బహుముఖ పేదరికం నుంచి బయటపడ్డారు. ఇది విద్య, ఆరోగ్యం, గృహ వసతులలో వృద్ధి ఫలితమే.అయితే సవాళ్లు కూడా ఉన్నాయి. ఆహార ద్రవ్యోల్బణం నియంత్రణ, గ్రామీణ%-%పట్టణ ఆదాయ వ్యత్యాసం తగ్గించడం, యువతకు ఉపాధి కల్పన, గ్లోబల్ వడ్డీ రేట్ల ప్రభావం, వాతావరణ మార్పు వల్ల వ్యవసాయ ఉత్పత్తులపై పడే ఒత్తిడి వంటి అంశాలు విధాన నిర్వాహకులు ఎదుర్కోవాల్సినవే. మొత్తానికి, గత దశాబ్దం భారత ఆర్థిక వ్యవస్థకు "విస్తృత పరివర్తనాల దశ". వృద్ధి స్థిరంగా ఉండటం, ఎగుమతులు రికార్డు స్థాయికి చేరుకోవడం, విదేశీ నిల్వలు బలమైన రక్షణగా నిలవడం, డిజిటల్ విప్లవం ఆర్థిక ప్రవాహంలో కొత్త శక్తిని నింపడం, పేదరికం తగ్గించడం అన్నీ ఈ దశాబ్దం విజయగాధలు. ఇక ముందున్న దశాబ్దం లక్ష్యం "నాణ్యమైన వృద్ధి" సాధన కావాలి. ఉత్పాదకత పెంపు, నైపుణ్య విప్లవం, గ్రీన్ టెక్నాలజీ, డిజిటల్ ఆధారిత ఆర్థిక వ్యవస్థ ఆధారంగా భారత్ అధిక ఆదాయ దేశంగా పరిణమించే అవకాశం ఉంది.



**జె. వి. రంగేశ్వర రెడ్డి**
**ప్రొఫెసర్, మేనేజ్‌మెంట్ విభాగం**

# ప్రేమ చూపించే వారితో జీవించడం
# నిజమైన సంతోషం, నిజమైన అదృష్టం

**ప్రతిరోజూ మనకు ప్రేమ చూపించే, మనతో సాన్నిహిత్యం ఉన్న వ్యక్తులను గుర్తించడమే నిజమైన ధన్యత్వం**



**గొల్లపల్లి, ఆగస్టు 21, 2025, ప్రజా జ్యోతి**
మన జీవితంలో ప్రతి ఒక్కరు మనకు సాన్నిహిత్యం చూపరు. కొంతమంది మనలను నిజంగా ఇష్టపడతారు. మనం ఎంత సర్దుకుపోయినా, ఎంత మారిపోవచ్చే వారితో సంబంధం ఎల్లప్పుడూ నిలుస్తుంది. వారంటే నిజమైన స్నేహితులు, కుటుంబ సభ్యులు, జీవిత భాగస్వాములు, మన మనసుకు అత్యంత విలువైన వ్యక్తులు. భగవద్గీతలో చెప్పబడినట్లే, "సమభావిత చిత్తో చేసే పనులు, వ్యక్తికి శాంతి తీసుకొస్తాయి" (2.50). అంటే మనం ప్రేమించే వారితో మన అనుబంధాన్ని పుష్కలంగా కొనసాగించడం ఎంతో ముఖ్యమని సూచిస్తుంది. కొంతమంది మన ప్రయత్నాలను గుర్తించరు. వారు మనం ఎంత ప్రయత్నించినా, మన నుండి దూరంగా ఉంటారు. ఇలాంటి వ్యక్తులపై మన సమయాన్ని, మనశాంతిని వృధా చేయడం అవసరం లేదు. బైబిల్ సూచిస్తుంది: "నీవు ఎదో బాధిస్తావు, తనికీ విసిగిపోకు ముందుకు సాగు" (ప్రవచనాలు 3:5-6). ఈ ఆధ్యాత్మిక పాఠం మన జీవితంలో ప్రతి వ్యక్తి మనకు బోధన ఇస్తారని, మన శాంతి కోసం ఆగ్రహాన్ని వదిలివేయాల్సిన అవసరాన్ని చెప్తుంది. నిజమైన అదృష్టం ఆస్తులు, భవనాలు, వస్తువులను సేకరించడంలో ఉండదు. అది మన రోజువారీ జీవితంలో మనల్ని గుర్తుంచుకుని ప్రేమగా పలకరించే, మనతో ఉన్నప్పుడు మన అనుబంధం నిలుపుకునే వ్యక్తులను కలిగి ఉండడంలో ఉంటుంది. ఖురాన్‌లో ఉంది: "మంచి మనసుతో పలుకరించేవారే నిజంగా ధన్యులు" (సూరా అల్-ఇంఫితార్ 82:6). చిన్న పలకరింపులు, శ్రద్ధ చూపే చర్యలు, మన జీవితానికి వెలుగు, మనస్సుకు సాంత్వనలుగా నిలుస్తాయి. ప్రతిరోజూ మనం మన జీవితంలో ఇలాంటి వ్యక్తులను గుర్తించాలి. వారిని మరిచిపోకూడదు. వారితో గడపడం, వారిని గౌరవించడం, వారిపై శ్రద్ధ చూపడం ద్వారా మనం నిజమైన ఆనందం, సంతృప్తి పొందగలము. మనము ఎదుర్కొనే ప్రతి వ్యక్తి మనకు బోధన ఇవ్వగలరు. మనల్ని ఇష్టపడేవారితో మన సంబంధాన్ని మరింత ప్రేమపూర్వకంగా కొనసాగించడం మన ధర్మం. ఇష్టపడని లేదా స్థిరంగా ఉండని వ్యక్తులపై ఆగ్రహం, బాధ కలిగించడం మనకు మాత్రమే హానికరం.మన జీవితాన్ని ఆనందదాయకంగా, విలువైనదిగా మార్చుకోవాలంటే, ప్రతిరోజూ మనల్ని గుర్తుంచుకుని ప్రేమ చూపించే వ్యక్తులే మన జీవితంలో ఉండాలి. వీరి గౌరవం, సాన్నిహిత్యం, ప్రేమను కొనసాగించడం ద్వారా మనం నిజమైన అదృష్టం, నిజమైన సంతోషం పొందగలము.

**అనంతుల భూమయ్య**
**సామాజిక కార్యకర్త, తత్వవేత్త, సామ్యవాది, రైతు, అధ్యక్షుడు, ఆర్య వైశ్య మహా సంఘం, గొల్లపల్లి**

# హై స్కూల్ విద్యా బోధన పై ప్రత్యేక దృష్టి సారించాలి

**జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష**

**విద్యార్థులకు సులభంగా అర్థమయ్యేలా పాఠ్యాంశాల బోధన ఉండాలి**

**విద్యా శాఖ పై సమీక్ష నిర్వహించిన జిల్లా కలెక్టర్**



**పెద్దపల్లి జిల్లా ప్రతినిధి ,(ప్రజాజ్యోతి), ఆగస్టు-22:**
హై స్కూల్ విద్యా బోధన పై ఉపాధ్యాయులు ప్రత్యేక దృష్టి సారించాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు.శుక్రవారం సమీకృత జిల్లా కలెక్టరేట్ లో జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష విద్యా శాఖ పై సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ, జిల్లాలో ప్రాథమిక పాఠశాలలో విద్యార్థుల కనీస విద్యా ప్రమాణాలు పెంపు లక్ష్యంగా పని చేయడంలో గాడిలో పడ్డాయని అన్నారు. జిల్లాలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఆశించిన స్థాయిలో ఫలితాలు రావడం లేదని కలెక్టర్ తెలిపారు.హై స్కూల్ స్కూల్స్ లో పదవ తరగతి విద్యార్థుల పైనే ఎక్కువ శ్రద్ధ పెడుతున్నారని, 6 నుంచి 9వ తరగతి విద్యార్థులకు పాఠ్యాంశాల బోధన బేసిక్స్ నుంచి నేర్పడం చాలా అవసరమని అన్నారు. ప్రతి సబ్జెక్టు పిల్లలకు సులభంగా అర్థం అయ్యేలా బోధన ఉండాలని, బోధన విధానాలలో రావాల్సిన మార్పుల పై సలహాలు, సూచనలు అందించాలని అన్నారు. జిల్లాలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 80 శాతం పిల్లలకు పాఠ్యాంశాల పై కనీస పరిజ్ఞానం ఉండాలని అన్నారు. సబ్జెక్టు ఫోరం కాంప్లెక్స్ పరిధిలో ఏర్పాటు చేసి పాఠ్యాంశాలను మెరుగ్గా బోధించేందుకు పాటించాల్సిన పద్ధతుల గురించి చర్చించాలని, జిల్లా యంత్రాంగం తరుపున అవసరమైన సంపూర్ణ సహకారం అందిస్తామని, ఉపాధ్యాయులు ప్రతి పాఠ్యాంశం కు సంబంధించి టి.ఎల్.ఎం తయారు చేయాలని అన్నారు. ఈ సమావేశంలో జిల్లా విద్యాశాఖ అధికారి మాధవి, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# అమ్మవారి అలంకారంలో శివలింగం



**జగిత్యాల రూరల్, ఆగస్ట్ 22, ప్రజాజ్యోతి**
జగిత్యాల రూరల్ మండలం పొలాస గ్రామంలో సాయిబాబా మందిరం లో కొలువై ఉన్న శివలింగంకు అమ్మవారి అలంకారం చేసి భక్తులకు దర్శనమిచ్చారు.

# నాచుపల్లిలో పనుల జాతర ప్రారంభం

**కొడిమ్యాల,ఆగస్ట్ 22,(ప్రజాజ్యోతి):**



రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన పనుల జాతర-2025 కార్యక్రమాన్ని శుక్రవారం కొడిమ్యాల మండలం నాచుపల్లిలో పంచాయతీ సెక్రటరీ ఎడ్ల శేఖర్ ప్రారంభించడం జరిగింది. కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు గాజుల అజయ్, నాయకులు తాళ్లపెల్లి అంజయ్య,తిరుమలేష్,అంతడుపుల జలెందర్, చిర్ర చింటు,బొడ్డెల్లి భరత్,సాయిలు,అశోక్, పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## వివాహిత అదృశ్యంపై కేసు నమోదు



కొడిమ్యాల,ఆగస్ట్ 22,(ప్రజాజ్యోతి): వివాహిత అదృశ్యమైన సంఘటన మండలంలో శుక్రవారం చోటు చేసుకుంది.స్థానిక ఎస్సై సందీప్ తెలిపిన వివరాల ప్రకారం.. కొడిమ్యాల మండలం నాచుపల్లి గ్రామానికి చెందిన కొలకాని మౌనిక అదే గ్రామానికి చెందిన కొలకాని మహేందర్ తో ఇటీవల వివాహం జరిగింది.అయితే ఆగస్ట్ 22న ఉదయం షాపింగ్ కి వెళ్తానని తల్లి ఇంటి నుండి బయటకు వెళ్లిన చాలా సేపటికి ఇంటికి రాకపోవడంతో చుట్టుపక్కల, బంధువుల ఇళ్లలో వెతికిన ఆచూకీ కనబడలేదని మౌనిక తండ్రి ఈగ శేఖర్ ఫిర్యాదు మేరకు మిస్సింగ్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

## కారు ఢీకొని వ్యక్తికి తీవ్ర గాయాలు

కొడిమ్యాల,ఆగస్ట్ 22,(ప్రజాజ్యోతి):



కారు ఢీకొనడంతో వ్యక్తికి తీవ్ర గాయాలైనా ఘటన మండలంలో చోటుచేసుకుంది.ఎస్సై సందీప్ తెలిపిన వివరాల ప్రకారం.. కొడిమ్యాల మండలం నల్లగొండ గ్రామానికి చెందిన దండు కనకయ్య గురువారం రాత్రి బైక్ పై తన కుమారున్ని పూడూర్ లో దింపి తిరిగి వస్తున్న క్రమంలో చెప్యాల గ్రామ శివారులో అతివేగంగా వస్తున్న కారు బైక్ ను ఢీకొట్టింది.దాంతో కనకయ్యకు తీవ్ర గాయాలు కాగా చికిత్స నిమిత్తం వరంగల్ ఆసుపత్రికి తరలించడం జరిగిందని కనకయ్య భార్య దండు మంజుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

## పల్లెల అభివృద్ధి ప్రభుత్వ లక్ష్యం

**ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం**

చొప్పదండి, ఆగస్టు 22 (ప్రజా జ్యోతి): పల్లెల అభివృద్ధి ప్రభుత్వ లక్ష్యమని, చొప్పదండి నియోజకవర్గం లోని ప్రతి గ్రామాన్ని అభివృద్ధి చేసి ఆదర్శంగా నిలుపుతామని ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం అన్నారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వ హాయంలో గ్రామాల్లో అభివృద్ధి కుంటుపడిందని, రాష్ట్రంలోని పల్లెల అభివృద్ధి లక్ష్యంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో ప్రభుత్వం పని చేస్తుందని చెప్పారు. కొత్తగా ఏర్పాటు చేసిన గ్రామ పంచాయతీలలో నూతన గ్రామపంచాయతీ భవనాలు లేకపోవడంతో అద్దె భవనాల్లో సమస్యల మధ్య కొనసాగాయన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత గ్రామ అభివృద్ధి తిరిగి ప్రారంభమైందన్నారు. శిథిలావస్థకు చేరుకున్న గ్రామపంచాయతీ కార్యాలయాల స్థానంలో కొత్తగా ఏర్పాటుచేసిన గ్రామాల్లో నూతన గ్రామపంచాయతీ భవనాల నిర్మాణానికి ప్రభుత్వం శ్రీకారం చుట్టిందని తెలిపారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో నియోజకవర్గంలోని 6 ఎంపీపీ, 6 జెడ్పి స్థానాల తో పాటు ఎంపీటీసీ, సర్పంచ్ స్థానాల్లో కాంగ్రెస్ పార్టీ విజయ సాధిస్తుందన్నారు. కాంగ్రెస్ పార్టీ గెలుపే లక్ష్యంగా నాయకులు, కార్యకర్తలు బాధ్యతతో పనిచేయాలని పేర్కొన్నారు.

## శ్రీవారి సేవ.. పూర్వజన్మ సుకృతం

చొప్పదండి, ఆగస్టు 22(ప్రజా జ్యోతి):



కలియుగ ప్రత్యక్ష దైవం, అఖిలాండకోటి బ్రహ్మాండ నాయకుడు తిరుమల శ్రీవారికి ఏడు రోజులు సేవలు చేయడం తమ పూర్వజన్మ సుకృతమని చొప్పదండి జ్ఞాన సరస్వతి సేవాదళ్ సభ్యులు అన్నారు. తిరుమల తిరుపతి దేవస్థానం ఆహ్వానం మేరకు వెంకటేశ్వర స్వామి సన్నిధిలో సేవలందించి శుక్రవారం చొప్పదండికి చేరుకున్నారు. ఈ సందర్భంగా వీరిని జ్ఞాన సరస్వతి సేవాదళ్ నిర్వాహకురాలు దండే రమాదేవి అభినందించారు. వీరికి ఏడుకొండలస్వామి పరిపూర్ణ అనుగ్రహం ఎల్లవేళలా ఉండాలని ఆకాంక్షించారు.శ్రీవారి సేవలో పాల్గొన్న వారిలో చిలుకునూరి శ్రీలక్ష్మి సత్యనారాయణ, భాగ్యలక్ష్మి, పుష్పలత, గోవులకొండ శ్రీలత, పి.పద్మ, ఇ.సునీత, ఇ.సత్యవతి ఉన్నారు.

## ప్రశాంత వాతావరణంలో వినాయక చవితి ఉత్సవాలను నిర్వహించుకోవాలి

**- మెట్ పల్లి డీఎస్పీ అడ్లూరి రాములు - గణేష్ ఉత్సవ కమిటీ నిర్వాహకులతో అవగాహన సదస్సు**



కోరుట్ల ఆగస్ట్ 22 ప్రజాజ్యోతి ప్రతినిధి వినాయక చవితి ఉత్సవాల్లో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరుగాకుండా శాంతియుత వాతావరణంలో జరుపుకొని ఆదర్శంగా ఉండాలని మండల రెవెన్యూ, పోలీసు అధికారులు కోరారు. శుక్రవారం కోరుట్లలోని వాసవి కళ్యాణ మండపంలో వినాయక నవరాత్రుల సందర్భంగా వినాయక మండపాల నిర్వాహకులతో అవగాహన సదస్సును నిర్వహించారు. ఈ సందర్భంగా మెట్ పల్లి డీఎస్పీ అడ్లూరి రాములు మాట్లాడుతూ.. వినాయక చవితి ఉత్సవాలు శాంతియుతంగా నిర్వహించేందుకు సహకరించాలని సూచించారు. మండపాల వద్ద ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా మండప నిర్వహకులు చూడాలన్నారు. ప్రతి గణేష్ మండపాల నిర్వాహకులు పోలీసుల నిబంధనలను ఖచ్చితంగా పాటించాలని తెలిపారు. నిమజ్జనం రోజు పోలీసులకు సహకరించాలన్నారు. డీజే లకు పర్మిషన్ లేదని తేల్చి చెప్పారు. ఎలాంటి గొడవలకు తావులేకుండా శోభయాత్ర ప్రశాంతంగా జరుపుకోవాలని సూచించారు. మండపాల వద్ద విద్యుత్ షార్ట్ సర్క్యూట్ జరగకుండా తగిన జాగ్రత్త తీసుకోవాలని కోరారు. మండపం వద్ద సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని, శానిటేషన్ పనులు నిరంతరం కొనసాగాలని సూచించారు. కేబుల్ వైర్లు, విద్యుత్ సమస్యలు తలెత్తకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని చెప్పారు. సూచించిన ప్రదేశాల్లో నిమజ్జనం చేయాలని తెలిపారు. సీఐ సురేష్ బాబు మాట్లాడుతూ గణేశ్ మండపాల ఏర్పాటు, నవరాత్రి ఉత్సవాల నిర్వహణకు తెలంగాణ పోలీసు శాఖ ఆధ్వర్యంలో రూపొందించిన పోర్టల్‌లో దరఖాస్తు చేసుకోవాలన్నారు. గణేష్ మండపాల వద్ద మద్యం తాగడం, పేకాట ఆడటం, అసభ్యకర నృత్యాలు చేయడం, అన్యమతస్తులను కించపరిచే ప్రసంగాలు చేయడం, పాటలు పాడడటం నిషేధమన్నారు. ఈ కార్యక్రమంలో కోరుట్ల ఎస్సై చిరంజీవి మాట్లాడుతూ.. గణేష్ నవరాత్రి ఉత్సవాల్లో డీజే లకు అనుమతి లేదని ఎవరైనా నిబంధనలను ఉల్లంఘిస్తే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ప్రతి గణేష్ మండలి వద్ద ఉదయం వేళ, రాత్రి వేళలో ఇద్దరు లేదా ముగ్గురు తక్కువ కాకుండా తమ కమిటీ మెంబర్లను మండలి వద్ద ఉంచాలని, పోలీస్ వారు చెకింగ్ కు వచ్చినప్పుడు ప్రతిసారి కనబడవలెనని అన్నారు. మండపం దగ్గర ఎటువంటి అసాంఘిక చర్యలు లేకుండా చూసుకోవాలని, ప్రతి గణేష్ మండలి దగ్గర విధిగా రిజిస్టర్ ఏర్పాటు చేసుకోని, పోలీస్ అధికారులు తనిఖీకి వచ్చినప్పుడు అందులో సంతకం చేస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో కోరుట్ల సీఐ సురేష్ బాబు, ఎస్సై చిరంజీవి, కోరుట్ల తహసిల్దార్ కృష్ణమోహన్, కోరుట్ల మున్సిపల్ కమిషనర్ రవీందర్, ఎంపీడీవో రామకృష్ణ, విద్యుత్ శాఖ ఏడిఈ మచ్చ రఘుపతి, విద్యుత్ శాఖ ఏఈ లు, ఇరిగేషన్ ఏఈ సిరాజ్, విద్యుత్ శాఖ, మున్సిపల్ శాఖ, పోలీస్ సిబ్బంది, ఉత్సవ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## నిబంధనల ప్రకారం భూ సమస్యల పరిష్కారానికి చర్యలు

**- జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష - కొత్త అసైన్మెంట్ భూములకు అర్హుల జాబితా సిద్ధం చేయాలి**

**- రెవెన్యూ శాఖ సమీక్ష నిర్వహించిన జిల్లా కలెక్టర్**



పెద్దపల్లి జిల్లా ప్రతినిధి,( ప్రజాజ్యోతి), ఆగస్టు-22: భూ భారతి చట్టం నిబంధనల ప్రకారం భూ సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. శుక్రవారం సమీకృత జిల్లా కలెక్టరేట్ లో జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష రెవెన్యూ శాఖ పై అదనపు కలెక్టర్ డి.వేణు తో కలిసి సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించారు. రెవెన్యూ సదస్సుల్లో వచ్చిన భూ సమస్యల దరఖాస్తుల పరిష్కారం, భూ భారతి దరఖాస్తుల, ప్రజావాణి దరఖాస్తులు, మీ సేవా దరఖాస్తులు, పెండింగ్ భూ సేకరణ తదితర అంశాల పై కలెక్టర్ మండలాల వారీగా సమీక్ష నిర్వహించి అధికారులకు పలు సూచనలు చేశారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ, రెవెన్యూ సదస్సులో వచ్చిన దరఖాస్తులకు నోటీసుల జారీ పూర్తి చేశామని, ఈ దరఖాస్తుల ఆన్ లైన్ లో నమోదు చేసి భూ భారతి చట్టం నిబంధనల ప్రకారం అర్హత ఉన్న దరఖాస్తులను పరిష్కరించాలని కలెక్టర్ ఆదేశించారు.భూ భారతి పోర్టల్ ద్వారా వచ్చే దరఖాస్తులను నిర్ణీత గడువు లోగా పూర్తి చేయాలని అన్నారు. ప్రతి మండలంలో గ్రామాల వారిగా కొత్త అసైన్మెంట్ కోసం వచ్చిన దరఖాస్తుల, అర్హుల వివరాల జాబితా అందించాలని అన్నారు. ఆగస్టు నెలాఖరు వరకు భూ సమస్యల దరఖాస్తులు ఆన్ లైన్ నమోదు పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశించారు.ప్రైవేటు పట్టా భూములలో సదా బైనమా దరఖాస్తులను హైకోర్టు అనుమతి వచ్చిన తర్వాత పరిశీలించాలని కలెక్టర్ తెలిపారు. పీఓటీ కేసులలో కొత్త అసైన్మెంట్ భూమి కింద ప్రభుత్వం లబ్ధి చేకూర్చేందుకు అర్హుల జాబితా సిద్ధం చేసుకోవాలని, ప్రభుత్వ తదుపరి ఆదేశాల ప్రకారం ఈ అసైన్మెంట్ చేయడం జరుగుతుందని అన్నారు. నూతన ఆర్వోఆర్ భూ భారతి చట్టం నిబంధనల ప్రకారం అర్హత ఉన్న ప్రతి దరఖాస్తు పరిష్కరించాలని అన్నారు. మనమే రెవెన్యూ సదస్సులు నిర్వహించి దరఖాస్తులు తీసుకుని తిరస్కరిస్తే అనవసరంగా అసంతృప్తి వస్తుందని, అర్హత ఉన్న ప్రతి దరఖాస్తు తప్పనిసరిగా పరిష్కరించాలని, తిరస్కరించే దరఖాస్తులు ఏదైనా డాక్యుమెంట్ ఉంటే ఆమోదించే పరిస్థితి ఉంటే వాటిని ఫాలో అప్ చేయాలని అన్నారు. భూ సమస్యల దరఖాస్తుల డిస్పోజల్ వేగంగా పూర్తి చేయాలని కలెక్టర్ తెలిపారు. ఈ సమావేశంలో రెవెన్యూ డివిజన్ అధికారులు బి.గంగయ్య, సురేష్, ఏడి సర్వే ల్యాండ్ రికార్డ్స్ శ్రీనివాస్ , తహసిల్దార్‌లు, సంబంధిత అధికారులు, పాల్గొన్నారు.

## గుండారం గ్రామంలో సీసీ రోడ్డుకు శంకుస్థాపన

ఎల్లారెడ్డిపేట, ఆగస్టు 22 (ప్రజా జ్యోతి) రాజన్న సిరిసిల్ల జిల్లా ఎల్లారెడ్డిపేట మండల గుండారం గ్రామంలో కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన పనుల జాతర-2025 కార్యక్రమం భాగంగా సీసీ రోడ్డును ఈరోజు స్పెషల్ ఆఫీసర్ కృష్ణ హరి రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ అధికారులు, గ్రామస్తులు పాల్గొన్నారు. గ్రామ కార్యదర్శి దేవరాజు, కోఆపరేటివ్ డైరెక్టర్ రాణవిని లక్ష్మణ్, కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు న్యాలపల్లి శ్రీనివాస్ చారి, మండల ఎస్టీ సెల్ ప్రధాన కార్యదర్శి మున్సింగ్ రాథోడ్, యువజన మండల ఉపాధ్యక్షుడు బానోతు రాజు నాయక్, యూత్ కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షుడు తిరుపతి నాయక్, గ్రామ సిబ్బంది తదితరులు హాజరయ్యారు.



# పలు కార్యక్రమాలలో పాల్గొన్న ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం

**మల్యాల, ఆగస్టు 22, ప్రజాజ్యోతి:** మల్యాల మండలంలోని పలు అభివృద్ధి కార్యక్రమాల్లో ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం శుక్రవారం పాల్గొన్నారు. ఇందులో భాగంగా గొర్రెగుండం గ్రామంలో గ్రామపంచాయతీ భవనము, రాంపూర్ గ్రామంలో పల్లె దవాఖాన ప్రారంభించారు. అనంతరం నూకపల్లి గ్రామంలో అంగన్వాడి స్కూల్ బిల్డింగు ప్రారంభోత్సవంలో ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం పాల్గొన్నారు.అదేవిధంగా పలు గ్రామాలలో వివిధ కారణాల చేత ఇటీవల మరణించిన వారు గొర్రె గుండం గ్రామానికి చెందిన అంజయ్య, ఓబులపూర్ గ్రామానికి చెందిన కుసుమ ఉదయ్ కిరణ్, రాంపూర్ గ్రామానికి చెందిన పారాకొండ రమేష్, జింకరాజం బాధిత కుటుంబాలను పరామర్శించి వారి కుటుంబాలకు ఒక్కొక్క కుటుంబానికి 5000/- రూపాయల ఆర్థిక సాయం ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం అందించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు దొంగ ఆనంద్ రెడ్డి ,మార్కెట్ కమిటీ చైర్మన్ బత్తిని శ్రీనివాస్ గౌడ్ మల్లేశ్వరి ,వెలమ లక్ష్మారెడ్డి, దారం ఆదిరెడ్డి,జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షులు ముత్యం శంకర్ గౌడ్, ముత్యాల రామలింగారెడ్డి, యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షులు శనిగారపు తిరుపతి, నల్ల తిరుపతిరెడ్డి, ఎడ్ల లక్ష్మణ్, శేఖర్ గౌడ్, మర్రి లక్ష్మణ్, కనకట్ల జలంధర్, మిలిటరీ శీను ,నేరెళ్ల సతీష్ రెడ్డి ,కంచర్ల లక్ష్మణాచారి, మారంపల్లి గంగాధర్ , సురేష్ , కటకం వినయ్, వెంకటేష్, ఎండి ఇమామ్, నరేష్, శరత్, మైపాల్ రావు, హనుమంతు , కంటే అరుణ్, తిరుపతి, స్వామి రెడ్డి, అనిల్, బండి రవి, మల్లయ్య, తదితరులు పాల్గొన్నారు.

# మహా గర్జనను విజయవంతం చేయండి

### ఎంఎస్ఎఫ్ తెలంగాణ రాష్ట్ర అధికార ప్రతినిధి, జగిత్యాల జిల్లా ఇంచార్జీ కొమ్ము శేఖర్ మాదిగ



**మల్యాల,ఆగస్టు 22,ప్రజా జ్యోతి:** మల్యాల మండల కేంద్రంలో యంఎస్పి జిల్లా అధికార ప్రతినిధి మండల ఇంచార్జి బెజ్జంకి సతీష్ ఆధ్వర్యంలో ఎమ్మార్పీఎస్ అనుబంధ సంఘాల ముఖ్య నాయకుల శుక్రవారం సమావేశం నిర్వహించారు ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా ఎంఎస్ఎఫ్ తెలంగాణ రాష్ట్ర అధికార ప్రతినిధి జగిత్యాల జిల్లా ఇంచార్జీ కొమ్ము శేఖర్ మాదిగ హాజరయ్యారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వికలాంగులకు 4000 నుండి 6000 వరకు,వృద్ధులు వితంతువులు ఒంటరి మహిళలు బీడీ కార్మికులు చేనేత కార్మికులు మరియు ఇతర ఆసరా చేయూత పెన్షన్లను 2000 నుండి 4000 వరకు పెంచుతామని ఎన్నికల మేనిఫెస్టోలో పెట్టి నమ్మించి అధికారంలోకి వచ్చి దాదాపు 20 నెలల తర్వాత కూడా ఇచ్చిన హామీ మేరకు పెన్షన్లు పెంచకుండా వారి బకాయిలను చెల్లించకుండా పెన్షన్ దారులను మోసం చేస్తున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తీరును నిరసిస్తూ సెప్టెంబర్ 9న హైదరాబాదులో జరగబోయే మహాగర్జనకు మండల వ్యాప్తంగా ఉన్న పెన్షన్ దారులు వేలాదిగా తరలిరావాలని కోరారు ఈ కార్యక్రమంలో యంఎస్పి జిల్లా అధ్యక్షులు దుమాల గంగారం మాదిగ ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు,జిల్లా ఉపాధ్యక్షులు బోనగిరి కిషన్ తదితరులు పాల్గొన్నారు..

**మహాగర్జన విజయవంతనికి మండల అడక్ కమిటీ..**

మహా గర్జన కన్వీనర్ గా ముప్పరపు రామస్వామి కో కన్వీనర్లుగా గుడిసె రవి, మల్యాల ఈశ్వర్, బొల్లి కిషన్, నక్క రాజయ్య, కొత్తూరు దేవయ్య, మునుగురి అజయ్, ముప్పారప్పా అశోక్, బెజ్జంకి రవి, తడగొండ రాజులను ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.

# అబ్దుల్ కలాం రోడ్ మలుపు వద్ద నేషనల్ హైవే డివైడర్‌ను తొలగించాలి

### కమిషనర్ కు వినతి పత్రం అందేసిన కాంగ్రెస్ నాయకులు



**కోరుట్ల ఆగస్ట్ 22 ప్రజాజ్యోతి ప్రతినిధి** కోరుట్ల పట్టణం హాజీపురా ప్రాంతంలోని అబ్దుల్ కలాం రోడ్ మలుపు వద్ద నేషనల్ హైవే డివైడర్లు స్థానిక ప్రజలకు, రోడ్డుపై ప్రయాణిస్తున్న వాహనదారులకు అసౌకర్యం కలిగిస్తున్నాయి. ఈ డివైడర్ల వల్ల ప్రజలు రోడ్డును దాటి వెళ్లడం ప్రమాదకరంగా మారింది. వాహనాలు అత్యవసరంగా మలుపు తీస్తున్న సందర్భాల్లో సమస్యలు ఎదురవుతున్నాయి. ఇటీవలి కాలంలో ఈ ప్రాంతంలో స్కూల్ బస్సుకు రోడ్డు ప్రమాదం జరిగి కరెంట్ ట్రాన్స్ఫార్మర్ ను ఢీ కొట్టడం జరిగింది. ముఖ్యంగా స్కూల్ పిల్లలను తీసుకువెళ్ళే ఆటోలు, బస్సులు, వృద్ధులకు వాహనదారులకు, అంబులెన్స్ లాంటి అత్యవసర వాహనాలకు రాంగ్ రూట్లో ప్రయాణం వలన ఇబ్బందిగా మారింది. ఈ డివైడర్లను తీసివేసే అవకాశం గురించి పరిశీలించి, రహదారిపై ప్రయాణించే ప్రజల భద్రతకు అనుగుణంగా తగిన చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ డైరెక్టర్, అబ్దుల్ వాసిద్, అబ్దుల్ ముస్బిత్ (ముజ్జు), 02,వ వార్డ్ ఇంచార్జ కాంగ్రెస్ పార్టీ హాజీపురా, అయూబ్, ఏఎంసీ డైరెక్టర్, వార్డు ప్రజలు, అమన్, సజీద్, వషారు, తహసీర్, బురహన్, షాదబ్, రూమన్, అతీక్, తదితరులు పాల్గొన్నారు.

# పంచాయతీ భవన నిర్మాణానికి భూమి పూజ




**చొప్పదండి, ఆగస్టు 22(ప్రజా జ్యోతి):** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన పనుల జాతరలో భాగంగా చొప్పదండి మండలంలోని కాట్నపల్లి గ్రామంలో నూతన గ్రామ పంచాయతీ భవన నిర్మాణానికి శుక్రవారం భూమి పూజ నిర్వహించారు. కార్యక్రమంలో ఎంపిడివో వేణుగోపాల్ రావు, ఎంపివో రాజగోపాల్ రెడ్డి, గ్రామ ప్రత్యేక అధికారి సతీష్, కొండగట్టు ఉత్సవ కమిటీ ఛైర్మన్ ఇప్ప శ్రీనివాస్ రెడ్డి, మార్కెట్ డైరెక్టర్లు చుప్ప శ్రీనివాస్, కొత్తపల్లి నవీన్, మాజీ సర్పంచ్ గన్ను శ్రీనివాస్ రెడ్డి, మాజీ ఎంపిటిసిలు గాజంగి రాములు, కట్టెకోల లక్ష్మణ్, పలు కులసంఘాల పెద్దలు, యువకులు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## జర్నలిస్ట్ రాష్ట్ర సహాయ కార్యదర్శి ఆకుల మల్లికార్జున్‌కు సన్మానం



**కోరుట్ల ఆగస్ట్ 22 ప్రజాజ్యోతి ప్రతినిధి** వర్కింగ్ జర్నలిస్ట్స్ ఆఫ్ ఇండియా (డబ్ల్యూజేఐ) తెలంగాణ రాష్ట్ర సహాయ కార్యదర్శిగా నియమితులైన కోరుట్ల పట్టణానికి చెందిన సీనియర్ జర్నలిస్ట్, "రణం" దినపత్రిక ఎడిటర్ ఆకుల మల్లికార్జున్ ను మున్నూరు కాపు కులబాంధవులు శుక్రవారం ఘనంగా సన్మానించారు. కోరుట్ల పట్టణంలో ఆంజనేయ స్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి ఈ సన్మాన కార్యక్రమాన్ని జరిపారు. ఈ కార్యక్రమంలో జగిత్యాల జిల్లా మున్నూరు కాపు ఉపాధ్యక్షులు బండారి శంకర్, జిల్లా రైతు అధ్యక్షులు ఎలిశెట్టి గంగారెడ్డి, శ్రీ సాయి మునురుకాపు సంఘ అధ్యక్షులు సుతారి నరేష్, హనుమాన్ మున్నూరు కాపు సంఘ అధ్యక్షులు శ్రీరాముల ప్రదీప్, శ్రీరామ మునురుకాపు అధ్యక్షులు నీలి శ్రీనివాస్, మార్కెట్ డైరెక్టర్ శ్రీరాముల అమరేందర్, రైతులు జాప భూమారెడ్డి, నీలి చిన్న వెంకటి, పుప్పాల శేఖర్, పుప్పాల భాస్కర్, గోపు రమేష్, జాప వేణు, ఎం.రాజన్న, ఎం.గంగ రాజము, డాక్టర్ రమేష్ తదితర సంఘ సభ్యులు పాల్గొన్నారు.

## జనసేన కోరుట్ల నియోజకవర్గ ఇంచార్జిగా వోడ్నాల రామారావు నియామకం



**కోరుట్ల ఆగస్ట్ 22 ప్రజాజ్యోతి ప్రతినిధి** హైదరాబాద్ లో శుక్రవారం జనసేన పార్టీ తెలంగాణ రాష్ట్ర స్థాయి సమావేశం జరిగింది. ఈ సమావేశంలో తెలంగాణ రాష్ట్ర అధిష్టానం తెలంగాణలోనీ 119 నియోజకవర్గాల్లో ముఖ్య నాయకులకు వారి నియోజకవర్గ పరిధిలోని గ్రామ, మండల స్థాయి కమిటీలు నియమించడానికి బాధ్యతలు అప్పగించారు. దీంట్లో భాగంగా జగిత్యాల జిల్లా కోరుట్ల నియోజకవర్గ పూర్తి స్థాయి బాధ్యతలను వోడ్నాల రామారావుకు అప్పగించారు. ఈ సందర్భంగా వోడ్నాల రామారావు మాట్లాడుతూ పార్టీ హైకమాండ్ కోరుట్ల నియోజకవర్గ వ్యాప్తంగా మండల స్థాయి కమిటీలు, గ్రామ స్థాయిలో జనసైనికులను గుర్తించాలని, సంబంధిత వివరాలు రాష్ట్ర అధిష్టానానికి చేరవేయాలని దిశ నిర్దేశం చేసినట్లు తెలిపారు.

## మెడల్ సాధించిన ఏఎస్ఐనీ సన్మానించిన ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం



**మల్యాల ,ఆగస్ట్ 22,ప్రజా జ్యోతి:** ఇండియన్ పోలీస్ మెడల్ సాధించిన ఏఎస్ఐ ని ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం శుక్రవారం శాలువతో సన్మానించారు. పలు అభివృద్ధి కార్యక్రమాలకు మల్యాల మండలానికి వెళ్లిన ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం మల్యాల పోలీస్ స్టేషన్లో ఏఎస్ఐ గా విధులు నిర్వహిస్తున్న రుద్ర కృష్ణ కుమార్ కు ఇండియన్ పోలీస్ మెడల్ వచ్చినందుకు అభినందించి శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో మల్యాల సిఐ నీలం రవి మల్యాల ఎస్సై నరేష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# మహిళలకు ఉచిత వైద్య శిబిరం

**కరీంనగర్ రూరల్, ఆగస్టు 22,(ప్రజాజ్యోతి):**



మండలంలోని దుర్శేడ్ లో శుక్రవారం వికాస తరంగిణి ఆధ్వర్యంలో మహిళా ఆరోగ్య వికాస్ పేరిట డివిజన్ మహిళలకు ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు,ఈ సందర్భంగా వికాస తరంగిణి నిర్వాహకులు మాట్లాడుతూ డివిజన్ కార్యాల యంలో ఉచిత వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేయగా మంచి స్పందన వచ్చిందన్నారు,సుమారు 300 మంది మహిళలు హాజరై వివిధ రకాల పరీక్షలను చేయించుకున్నారని తెలిపారు,మహిళలు క్యాన్సర్ వ్యాధి పట్ల అప్రమత్తతో ఉండాలని ఎప్పటికప్పుడు మూడు నెలలకు ఒకసారి అన్ని రకాల వైద్య పరీక్షలు చేయించు కోవాలని వైద్యులు సూచించారు.ఈ కార్యక్రమంలో మాజీ ఉపసర్పంచ్ సుంకిశాల సంపత్ రావు,జె,రఘునందన్ రావు,గౌతమ్ రావు,వెంకట్ నారాయణ రావు,వార్డు ఆఫీసర్ మణిదీప్,పి శ్రీహరి రెడ్డి,రవీందర్ రావు,బుర్ర హరీష్ గౌడ్,వైద్య బృందం తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా శ్రీ కోత్వాల్ రాజా బహదూర్ వెంకటరామిరెడ్డి 156 వ జయంతి వేడుకలు

**తంగళ్ళపల్లి ఆగస్టు 22: ( ప్రజా జ్యోతి)**



తంగళ్ళపల్లి మండల కేంద్రంలోని గ్రామ రెడ్డి సంఘం భవనంలో కొత్వాల్ రాజా బహదూర్ వెంకటరామిరెడ్డి 156 వ జయంతి వేడుకలు రెడ్డి సంఘం గ్రామ శాఖ అధ్యక్షులు ఎడమల బాల్ రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రాజ బహదూర్ వెంకటరామిరెడ్డి రెడ్డి సమాజానికి చేసిన సేవలను కొనియాడారు.ఈ కార్యక్రమంలో సిరిసిల్ల ఫాక్స్ వైస్ చైర్మన్ ఎగుమామిడి వెంకటరమణారెడ్డి, జిల్లా రెడ్డి సంఘం ఉపాధ్యక్షులు ఎగుమామిడి క్రిష్ణా రెడ్డి,కోశాధికారి ఎడమల హనుమంత రెడ్డి, మాజీ సర్పంచ్ ఆసాని సత్యనారాయణ రెడ్డి, ,తంగళ్ళపల్లి సంఘం కోశాదికారి జయరాం రెడ్డి, మాజీ అధ్యక్షులు ఎడమల ప్రతాపరెడ్డి, దోర్నాల సంజీవరెడ్డి, సభ్యులు గంగ కిష్టారెడ్డి,ఆసాని లక్ష్మారెడ్డి, ఆసాని భాస్కర్ రెడ్డి,ఏరా శ్రీనివాస్ రెడ్డి,అంకిల్ల దుర్గా రెడ్డి, అసాని వెంకట్ రెడ్డి,తిరుపతి రెడ్డి, రాజి రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## టెక్స్టైల్ పార్కులో కార్మికుల సమ్మె

**చర్చలు జరిపి కూలి పెంచే వరకు సమ్మెను కొనసాగిస్తాం**

**టెక్స్టైల్ పార్క్ కార్మికులు**

**తంగళ్ళపల్లి ఆగస్టు 22: ( ప్రజాజ్యోతి)**



తంగళ్ళపల్లి మండలం టెక్స్టైల్ పార్క్ కార్మికుల కూలీ పెంచే విధంగా అధికారులు చర్చలు తీసుకోవాలని పార్క్ ఏడి ఆఫీస్ ముందు ధర్నా కార్యక్రమం చేపట్టి ఏడి కి సమస్యలపై వినతి పత్రం అందించిన కార్మికులు.ఈ సందర్భంగా తెలంగాణ పవర్లూమ్ వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షులు కోడం రమణ మాట్లాడుతూ టెక్స్టైల్ పార్కులో పరిశ్రమలను ప్రారంభించి కార్మికులకు ఉపాధి కల్పిస్తామని గత 20 సంవత్సరాల క్రితం అతి తక్కువ ధరలకు ప్లాట్లను కొనుగోలు చేసి ఇప్పటివరకు పరిశ్రమలు ఏర్పాటు చేయని , పరిశ్రమలను ప్రారంభించి మూసివేసిన వారి ప్లాట్లను ప్రభుత్వం రద్దు చేసి పరిశ్రమలు నెలకొల్పి ఉపాధి కల్పించేవారికి కేటాయించాలనీ కోరారు.సమ్మెలో భాగంగా రేపు టెక్స్టైల్ పార్క్ గేటు వద్ద వంటవార్పు కార్యక్రమం చేపడతామని అన్నారు.టెక్స్టైల్ పార్క్ లోని కార్మికులందరూ పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలనీ పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో టెక్స్టైల్ పార్క్ వర్కర్స్ యూనియన్ అధ్యక్షులు కూచన శంకర్ , శ్రీకాంత్, వేణు, సంపత్, ఆంజనేయులు, కనకయ్య, వరప్రసాద్, శ్రీనివాస్, రాజు, శ్రీకాంత్, కిషన్, రమేష్, నరేష్, శ్రీధర్, వెంకటేశం, అంబదాస్, నర్సయ్య, రవీందర్, సత్యనారాయణ, భాస్కర్, ప్రశాంత్, మహేష్ పాల్గొన్నారు

# వినాయక మండపాలకు ఆన్‌లైన్ అప్లై తప్పనిసరి

## కొత్తపల్లి సీఐ బిల్లా కోటేశ్వర్

**కరీంనగర్ క్రైం, ఆగస్టు 22 ,ప్రజాజ్యోతి:**



వినాయక విగ్రహాలు ప్రతిష్టించేందుకు పోలీసు శాఖ రూపొందించిన ఆన్‌లైన్ అప్లికేషన్‌లో తప్పనిసరిగా నమోదు చేసుకోవాలని కొత్తపల్లి సీఐ బిల్లా కోటేశ్వర్ తెలిపారు.ఈ సందర్భంగా శుక్రవారం పోలీస్ స్టేషన్లో ఏర్పాటు చేసిన సమావేశంలో సీఐ మాట్లాడుతూ పోలీసు శాఖ రూపొందించిన గణేష్ మండపం నిర్వహణకు సంబంధించిన ఆన్‌లైన్ ఇన్ఫర్మేషన్ అనేది కేవలం మండపం నిర్వహణ,మండపానికి సంబంధించిన సమాచారం కొరకు మాత్రమే రూపొందించిందని, ఆన్‌లైన్ ఇన్ఫర్మేషన్‌కు ఎటువంటి రుసుము లేదని తెలిపారు.గణేష్ ఉత్సవాల నిర్వాహకులు గణేష్ విగ్రహాలను వివిధ ప్రాంతాలలో ఏర్పాటు చేసేవారు ముందస్తుగా స్థానిక పోలీసు స్టేషన్‌లో క్లియరెన్స్ పొందాల్సిన అవసరం ఉందన్నారు. అందుకోసం కంప్యూటర్ మొబైల్‌లో అప్లై చేసుకోవాలని తెలిపారు.దీని కోసం **http://policeportal.tspolice.gov.in** అనే వెబ్‌సైట్ లో వివరాలు పొందు పరచి అప్లికేషన్‌ను సంబంధిత పోలీస్ స్టేషన్ నందు అందించాలని సూచించారు.సామాజిక మాధ్యమాలలో వచ్చే ఎలాంటి అసత్య ప్రచారాలను నమ్మకూడదని, ఎవరికైనా ఎలాంటి సందేహాలు ఉన్నా నేరుగా పోలీస్ స్టేషన్ కి వచ్చి సందేహాలను నివృత్తి చేసుకోవాలని లేదా 100 కి ఫోన్ చేసి సమాచారం అందించాలని సీఐ కోరారు.

# ఘనంగా నటుడు చిరంజీవి జన్మదిన వేడుకలు

**పెద్దపల్లి జిల్లా ప్రతినిధి ,(ప్రజాజ్యోతి),ఆగస్టు 22**



సినీ నటుడు చిరంజీవి పుట్టినరోజు సందర్భంగా ఆయన అభిమానులు పెద్దపల్లి జిల్లా కేంద్రంలో ఘనంగా వేడుకలు నిర్వహించారు.ఈ సందర్భంగా పలు సేవా కార్యక్రమాలు చేపట్టారు.పెద్దపల్లి చిరంజీవి యువత ఆధ్వర్యంలో పుట్టినరోజు కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు.రాష్ట్ర చిరంజీవి యువత అధ్యక్షులు వేల్పుల వెంకటేష్,రాష్ట్ర కార్యదర్శి వీరమల్ల విద్యాసాగర్ రావు ఆదేశాల మేరకు చిరంజీవి పుట్టినరోజును పురస్కరించుకుని నియోజకవర్గంలోని పలు మండలాల దేవాలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు.అనేక గ్రామాల్లో మొక్కలు నాటి వాటికి ట్రీ గార్డులను ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు వెన్నం రవీందర్, రక్త నేత్రదాన జిల్లా కన్వీనర్ సముద్రాల రాజ్ కుమార్ మాట్లాడుతూ గత 35 ఏళ్లుగా పెద్దపల్లిలో చిరంజీవి ప్రజాసేవా సమితి ఆధ్వర్యంలో రక్తదానం,నేత్రదానం వంటి అనేక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు.ఈ సేవా కార్యక్రమాలకు గాను రాష్ట్ర స్థాయిలో గుర్తింపు లభించిందని,రాష్ట్ర గవర్నర్ చేతుల మీదుగా పెద్దపల్లి చిరంజీవి సేవా సమితి ఉత్తమ అభిమాన సేవా సంస్థగా అవార్డును అందుకుందని పేర్కొన్నారు. భవిష్యత్తులో మరిన్ని సేవా కార్యక్రమాలు నిర్వహిస్తామని వారు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎండి రఫీక్,అనాసి రాజేశం, కొడపత్రి శ్రావణ్,బాలసాని సతీష్,నాగుల మల్లేష్,ఈదునూరి విజయ్,పెర్క నీరజ్, కనుకుట్ల శివ,ఈర్ల అజయ్,అవుల సంతోష్, పరశ తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

# మండలంలో మొదలైన పనుల జాతర

## గ్రామాల అభివృద్ధే ప్రభుత్వ లక్ష్యం:జిల్లా గ్రంథాలయ చైర్మన్ సత్యనారాయణ గౌడ్



**తంగళ్ళపల్లి ఆగస్టు 22: (ప్రజాజ్యోతి)**

గ్రామాల అభివృద్ధి ప్రభుత్వ లక్ష్యం అని రాజన్న సిరిసిల్ల జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ నాగుల సత్యనారాయణ గౌడ్ అన్నారు. శుక్రవారం తంగళ్ళపల్లి మండల కేంద్రంలో పనుల జాతర- 2025 కార్యక్రమంలో భాగంగా మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి పథకం ద్వారా నిర్మించిన పశువుల పాకను మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ వెలుముల స్వరూప తిరుపతిరెడ్డితో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గ్రామాల అభివృద్ధికి పెద్దపీట వేస్తున్నారని తెలిపారు. ఇందులో భాగంగా ఉపాధి హామీ పథకం కింద లక్షలాది రూపాయలను గ్రామాల అభివృద్ధి కోసం మంజూరు చేస్తున్నారని అన్నారు. గ్రామాల్లో ప్రజలకు మౌలిక సదుపాయాల కల్పన కోసం ప్రభుత్వం పనుల జాతరను ప్రారంభించిందన్నారు. అధికారులు సమన్వయంతో అభివృద్ధి పనులను విజయవంతం చేయాలని సూచించారు. అనంతరం మండలంలోని మండేపల్లి గ్రామంలో ఐదు లక్షలతో పబ్లిక్ టాయిలెట్స్ నిర్మాణానికి భూమి పూజ కార్యక్రమం చేశారు, పద్మా నగర్ గ్రామంలోని కేజీబీవీ పాఠశాల వద్ద పది లక్షల రూపాయలతో నిర్మించిన నూతన సిసి రోడ్డును ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ నేరెళ్ల నర్సింగం గౌడ్, మండల అధ్యక్షుడు జలగం ప్రవీణ్, ఎంపీడీవో లక్ష్మీనారాయణ, కాంగ్రెస్ నాయకులు లింగాల భూపతి, గుగ్గిల శ్రీకాంత్ గౌడ్, సత్తు శ్రీనివాసరెడ్డి, పెద్దూరి తిరుపతి, బండి పరశురాములు, ఎగుర్ల ప్రశాంత్, చెన్నమనేని ప్రశాంత్, గ్రామపంచాయతీ సెక్రెటరీ సమీర్ తదితరులు పాల్గొన్నారు.

## ఖని ఫోటోగ్రాఫర్‌కు సత్కారం

**గోదావరిఖని , ఆగస్టు 22 (ప్రజాజ్యోతి)**

గోదావరిఖని కి చెందిన సీనియర్ ఫోటోగ్రాఫర్ గూడూరు శ్యాంసుందర్ ను తోటి ఫోటోగ్రాఫర్స్ ఘనంగా సత్కరించారు.శుక్రవారం పెద్దపల్లి నందన గార్డెన్ లో పెద్దపెల్లి జిల్లా ఫోటో అండ్ వీడియో గ్రాఫర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో 186వ ప్రపంచ ఫోటో గ్రాఫీ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. తెలంగాణ రాష్ట్ర ఫోటో వీడియో గ్రాఫర్స్ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఎస్కే హుస్సేన్ హాజరై శ్యాంసుందర్ కు శాలువా కప్పి



సత్కరించారు.జ్ఞాపిక బహూకరించారు.ఈ కార్యక్రమంలో లడే రవి,భీముడి మాధవరెడ్డి,పోతుపెద్ది రాజేష్ రెడ్డి,మహిమల కేదార్ రెడ్డి,వల్లెల ఉదయ్ గౌడ్,తుమ్మ చందు,అప్పసు రామన్న,పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు పోగుల విజయ్ కుమార్,జిల్లా ప్రధాన కార్యదర్శి మహమ్మద్ ఇర్ఫాన్,జిల్లా కోశాధికారి అల్లం సతీష్ కుమార్,పెద్దపల్లి గోదావరిఖని, రామగుండం మంచిర్యాల్ నుంచి అధిక సంఖ్యలో ఫోటోగ్రాఫర్స్ పాల్గొన్నారు.

# పదే పదే నేరాలకు పాల్పడిన వారిపై “గ్యాంగ్ ఫైల్స్” ఓపెన్ చేయాలి

**కన్విక్షన్ శాతం పెంచాలి**

**గణేష్ ఉత్సవాలు ప్రశాంతంగా జరిగేలా చూడాలి**

**రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా**



పెద్దపల్లి జిల్లా ప్రతినిధి ,(ప్రజా జ్యోతి), ఆగస్టు 22: పదే పదే నేరాలకు పాల్పడిన వారిపై “గ్యాంగ్ ఫైల్స్” ఓపెన్ చేయాలని పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా ,అన్నారు. జులై నెల నేరా సమీక్షలో భాగంగా రామగుండం పోలీస్ కమిషనరేట్ పెద్దపల్లి, మంచిర్యాల జోన్ పోలీస్ అధికారులతో పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా శుక్రవారం నాడు కమిషనరేట్ కార్యాలయములో నేర సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. డిసిపి లు, అడిషనల్ డీసీపీ అడ్మిన్, ఏసిపిలు, ఇన్స్పెక్టర్లు, ఎస్.ఐలు పాల్గొన్న ఈ సమావేశంలో పోలీస్ కమిషనర్ ముందుగా పోలీస్ స్టేషన్, డివిజన్, జోన్లవారిగా పెండింగ్ కేసులకు సంబంధించి నేరస్థుల అరెస్టు, దర్యాప్తు, సాక్ష్యాధారాల సేకరణ, చార్జ్షీట్‌కు సంబంధించి ప్రస్తుత కేసుల స్థితిగతులపై పోలీస్ కమిషనర్ అధికారులను అడిగి తెలుసుకున్నారు. ముఖ్యంగా రామగుండము పోలీస్ కమిషనరేట్ పరిధిలో నమోద్కైన గ్రేవ్ కేసులు, మహిళలపై నేరాలు, ఆస్తి నేరాలు, పోక్సో కేసులు, మిస్సింగ్, గంజాయి, రోడ్డు ప్రమాదాల కేసులకు సంబంధించి సమాచారంతో పాటు, గతం లో జరిగిన తప్పిదాలు, భవిష్యత్తు లో కేసుల పరిష్కారం కోసం ఏ విధమైన చర్యలు తీసుకోవడం జరిగిందని మొదల్కైన అంశాలపై పోలీస్ కమిషనర్ పోలీస్ స్టేషన్ వారిగా పోలీస్ అధికారులతో సమీక్షా జరిపారు. అదేవిదంగా నేరాల నియంత్రణ కోసం అధికారులు తీసుకోవాల్సిన ముందస్తూ చర్యలపై పోలీస్ కమిషనర్ అధికారులతో చర్చించడం జరిగింది. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ కేసుల దర్యాప్తులో విషయంలో అధికారులు ప్రస్తుతం అందుబాటులో వున్న టెక్నాలజీతో పాటు, శాస్త్రీయ పద్ధతిను కూడా అనుసరిస్తూ దర్యాప్తు చేపట్టాలి. గతం లో నమోదైన పెండింగ్ లో వున్న కేసులను త్వరితగతిన పరిష్కరించాలని, ప్రధానంగా మహిళలపై జరిగిన నేరాలకు సంబంధించి కేసుల్లో దర్యాప్తు పారదర్శకంగా నిర్వహించి వేగవంతం చేయడంతో పాటు, నిందితులకు కోర్టులో శిక్షలు పడేవిధంగా తగు సాక్ష్యాధారాలను కోర్టుకు అందజేయాల్సిందిగా అలాగే మహిళలు, బాలికల మిస్సింగ్ కేసుల్లో అధికారులు వేగం స్పందించాలని తెలిపారు.పోలీస్ స్టేషన్ పరిధిలో ఎన్ఫోర్స్మెంట్ వర్క్ చేస్తే నేరాల నియంత్రణ, ప్రజల తో మంచి సత్సంబంధాలు పెరుగుతాయి. ప్రాపర్టీ కేసులలో రికవరీ శాతం పెరగాలి. ఎవరైతే మరల మరల దొంగతనాలకు పాల్పడడం, నకిలీ విత్తనాలు అక్రమ రవాణా, సరఫరా, రాబరీ, డెకైట్, గంజాయి ఇతర నేరాలకు పాల్పడిన వారిపై “గ్యాంగ్ ఫైల్స్” ఓపెన్ చేయాలి అన్నారు. రోడ్డు ప్రమాదాల నివారణకు రోడ్డు సేఫ్టీ విభాగంతో కల్సి పనిచేయాలని, ముఖ్యంగా రోడ్డు ప్రమాదాలు అధికంగా జరిగే ప్రాంతాలను గుర్తించడంతో పాటు రోడ్డు ప్రమాదాలకు గల కారణాలపై విశ్లేషణ చేసి ప్రమాదాల నివారణకు తీసుకోవాల్సిన చర్యలు చేపట్టాలని, డ్రంక్ అండ్ డ్రైవ్, ట్రాఫిక్ రూల్స్ ఉల్లంఘన కాంటాక్ట్, నాన్ కాంటాక్ట్ చాలన్స్ విధించాలని సూచించారు.ప్రస్తుతం సైబర్ క్రైమ్స్ అనేది ఒక పెద్ద సమస్య. సైబర్ క్రైమ్స్ పై శ్రద్ధ పెట్టాలి. ప్రజలు అవగాహన పరుస్తూ పోలీస్ అధికారులు సైబర్ క్రైమ్స్ పై అవగాహన ఉండి నేరాల నివారణకు, దర్యాప్తు కు సిద్ధంగా ఉండాలి. చట్ట వ్యతిరేకమైన కార్యకలాపాలకు పాల్పడిన చట్టపరమైన కఠినమైన చర్యలు తప్పవని గంజాయి నియంత్రణ కు ప్రత్యేక టీమ్ లు ఏర్పాటు చేయాలి. గంజాయి అక్రమ రవాణా, నిల్వ, సరఫరా, సేవించడంపై నిఘా, నియంత్రణపై ప్రత్యేక దృష్టి సారించాలని, నిందితులను పట్టుకొని కేసులు నమోదు చేసి జైలు కి పంపాలి. అదేవిదంగా చట్ట విరుద్ధంగా ఎవరు పనిచేసిన ఎవరిని వదిలి పెట్టేది, ఉపేక్షించేది లేదు అని హెచ్చరించారు. వినాయక నవరాత్రి ఉత్సవాలు ప్రశాంతంగా జరిగేలా చర్యలు తీసుకోవాలని అధికరులను ఆదేశించారు. విగ్రహాల ప్రతిష్టాపన విషయంలో నిర్వాహకులతో ముందుగానే సమావేశాలు ఏర్పాటు చేయాలని, ఎక్కడా శాంతిభద్రతల సమస్య తలెత్తనివ్వొద్దన్నారు. మండపాల్లో డీజే ఏర్పాటుకు అనుమతి లేదని, ప్రతి మండప నిర్వాహకుల వివరాలు తీసుకోవాలన్నారు. మండపం వద్ద తప్పనిసరిగా పాయింట్ పుస్తకం ఏర్పాటు చేయాలన్నారు. సమస్యాత్మక ప్రాంతాల్లో బందోబస్తు ఏర్పాటు చేయాలని, కీలక ప్రదేశాల్లో పికెట్లు ఏర్పాట్లు చేయాలన్నారు . విగ్రహం ఏర్పాటు నుంచి నిమజ్జనం వరకు నిర్వాహకులదే బాధ్యత అని, నిమజ్జనానికి అవసరమైన ఏర్పాట్లపై సంబందిత శాఖలతో సమన్వయం చేసుకోవాలన్నారు. సామాజిక మాధ్యమాల్లో తప్పుడు పోస్టులు పెట్టినా, ఇతరులకు పంపించినా క్రిమినల్ కేసులు నమోదు చేయాలన్నారు. కమీషనరేట్ పోలీసు కార్యాలయంలో సోషల్ మీడియా సెల్, కంట్రోల్ రూమ్ ప్రత్యేక బృందం ఏర్పాటు చేశామని నిరంతరం సామాజిక మాధ్యమ పోస్టులను పరిశీలిస్తామని సీపీ తెలిపారు. రామగుండం పోలీస్ కమీషనరేట్ పరిధిలో 2025 సంవత్సరం లో ఇప్పటి వరకు గంజాయి నియంత్రణ, నిర్మూలనలో భాగంగా గంజాయి అక్రమ రవాణా, సరఫరా ప్రత్యేక నిఘా, ఇన్ఫర్మేషన్ వ్యవస్థ ఏర్పాటు చేసుకొని గంజాయి నియంత్రణ చేస్తూ పెద్దపల్లి జోన్ పరిధిలో 34 కేసులలో 98 మందిని అరెస్ట్ చేయడం జరిగింది. 157.102 కిలోల గంజాయి సిజ్, దాని విలువ 7763420/-, మంచిర్యాల జోన్ పరిధిలో 34 కేసులలో 98 మందిని అరెస్ట్ చేయడం జరిగింది. 34.541 కిలోల గంజాయి సిజ్, దాని విలువ 1669675/- రూపాయలు ఈ కేసు లలో నిందితులను పట్టుకొవడం లో కృషి చేసిన స్పెషల్ బ్రాంచ్ ఏసీపీ మల్లారెడ్డి, రామగుండం సీఐ ప్రవీణ్ కుమార్, గోదావరిఖని 2 టౌన్ ఇన్స్పెక్టర్ ప్రసాద్ రావు, యాంటీ నార్కోటిక్ ఇన్స్పెక్టర్ రాజ్ కుమార్, రామగుండం ఎస్ఐ సంధ్య రాణి, అంతర్గం ఎస్ఐ వెంకట్ స్వామి, మంచిర్యాల ఎస్ ఐ తిరుపతి, ఏ ఎస్ఐ -03, హెడ్ కాన్స్టేబుల్ -01, కాన్స్టేబుల్స్ -15 హోం గార్డ్స్ -01 లకు సీపీ క్యాష్ రివార్డ్ అంద చేయడం జరిగింది. పోలీస్ శాఖ, రామగుండం పోలీస్ కమీషనరేట్ ప్రతిష్ట కు భంగం కలిగించే విధంగా విధుల్లో అలసత్వం ప్రదర్శిస్తే సహించేది లేదని శాఖ పరమైన కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. పోలీస్ అధికారుల పనితీరుపైనే రామగుండము పోలీస్ కమిషనరేట్ కీర్తి ప్రతిష్టలు ఆధారపడి వుంటాయని పోలీస్ కమిషనర్ తెలిపారు. ఈ సమావేశంలో మంచిర్యాల డిసిపి ఎ .భాస్కర్ ఐపిఎస్., పెద్దపల్లి డిసిపి కరుణాకర్, స్పెషల్ బ్రాంచ్ ఏసిపి మల్లారెడ్డి,గోదావరిఖని ఏసీపీ ఎం. రమేష్, మంచిర్యాల ఏసీపీ ఆర్ ప్రకాష్, పెద్దపల్లి ఏసీపీ జి. కృష్ణ, బెల్లంపల్లి ఏసీపీ రవి కుమార్, ట్రాఫిక్ ఏసిపి శ్రీనివాస్, ఏ ఆర్ ఏసీపీ ప్రతాప్, ఏఓ శ్రీనివాస్, కమీషనరేట్ పరిది ఇన్స్పెక్టర్లు, ఎస్.ఐలు సీఐ లు, వివిధ వింగ్స్ ఇన్స్పెక్టర్ లు, సిసి హరీష్ పాల్గొన్నారు.

## అంబేద్కర్ ఓవర్సీస్ విద్యా నిధి ఆర్థిక సహాయం కొరకు దరఖాస్తు చేసుకోవాలి

**జిల్లా ఎస్సీ అభివృద్ధి శాఖ బి.వినోద్ కుమార్**

**పెద్దపల్లి జిల్లా ప్రతినిధి,(ప్రజా జ్యోతి), ఆగస్టు -22:**



ఆగస్టు 31, 2025 లోపు అంబేద్కర్ ఓవర్సీస్ విద్యా నిధి క్రింద ఉన్నత చదువుల కై అందించే ఆర్థిక సహాయం కొరకు దరఖాస్తు చేసుకోవాలని జిల్లా ఎస్సీ అభివృద్ధి శాఖ బి.వినోద్ కుమార్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు.తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అంబేద్కర్ ఓవర్సీస్ విద్యా నిధి పథకం ద్వారా ఎస్సీ విద్యార్థుల ఉన్నత చదువులకు అందించే ఆర్థిక సహాయానికి అర్హులైన వారు (ఏదైనా 4 సంవత్సరాల డిగ్రీ చదివిన/చివరి సంవత్సరం చదువుతున్న) వారి నుంచి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నామని, అమెరికా, ఇంగ్లాండ్, ఆస్ట్రేలియా, కెనడా, న్యూజిలాండ్, జర్మనీ జపాన్, సింగపూర్, సౌత్ కొరియా, మొదలగు దేశాలలో ఉన్నత చదువు చదివేందుకు వెళ్ళేవారు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ తెలిపారు. అభ్యర్థి పీజీ చదివేందుకు గ్రాడ్యుయేషన్‌లో 60% కంటే ఎక్కువ మార్కులు వచ్చి ఉండాల ని, కుటుంబ వార్షిక ఆదాయం 5 లక్షల రూపాయల లోపు ఉండాలని, టోఫెల్ జి.ఆర్.ఈ. జి మ్యాట్ లలో అర్హత కలిగి ఉండడంతో పాటు పాస్ పోర్ట్ కలిగి ఉండి విదేశీ విద్యాలయంలో ప్రవేశం పొంది ఉండాలని తెలిపారు. ఆసక్తి గల పెద్దపల్లి జిల్లాలోని ఎస్సీ అభ్యర్థులు **https://telanganaepasscbbgov.in** ద్వారా ఆగస్టు 31 లోగా దరఖాస్తులు చేసుకోవాలని ఉప సంచాలకులు ఎస్సీ అభివృద్ధి శాఖ , బి.వినోద్ కుమార్ ఆ ప్రకటనలో తెలిపారు.

## అనారోగ్యంతో మరణించిన ఎఎస్ఐ కుటుంబ సభ్యులకు భద్రత చెక్ అందజేత

**పోలీస్ కుటుంబాలకు అండగా నిలుస్తాం**

**పోలీస్ కమీషనర్ అంబర్ కిషోర్ ఝా**

**పెద్దపల్లి జిల్లా ప్రతినిధి ,(ప్రజా జ్యోతి), ఆగస్టు 22:**



రామగుండం పోలీస్ కమిషనరేట్ మంచిర్యాల జోన్ రామకృష్ణపూర్ పోలీస్ స్టేషన్ లో ఎఎస్ఐ గా విధులు నిర్వహిస్తూ ఎం. వెంకట్ రెడ్డి, ఎఎస్ఐ-70 అనారోగ్యంతో మరణించగా ఆయన భార్య శ్రీలత కి భద్రత ఎక్స్గ్రేషియా 8,00,000/- రూపాయల చెక్ ను శుక్రవారం రోజున రామగుండం పోలీస్ కమీషనర్ అంబర్ కిషోర్ ఝా తన కార్యాలయం లో వారికి అందజేశారు. ఈ సందర్భంగా మరణించి ఎ ఎస్ ఐ కుటుంబ ప్రస్తుత స్థితిగతులను సీపీ అడిగి తెలుసుకోవడంతో పాటు, వారి కుటుంబానికి పోలీస్ శాఖ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని, ప్రభుత్వపరంగా అందాల్సిన ఇతర బెనిఫిట్లను తక్షణమే అందజేసే విదంగా చూస్తామని తెలియజేశారు. పోలీస్ సిబ్బంది కుటుంబాల సంక్షేమం పట్ల ప్రత్యేక శ్రద్ధ కనబర్చడం తో పాటు వారి కుటుంబాలకి అండగా ఉంటామని సీపీ అన్నారు.ఈ కార్యక్రమంలో స్పెషల్ బ్రాంచ్ ఏసీపీ మల్లారెడ్డి, ఏఓ శ్రీనివాస్, రామగుండం పోలీస్ కమిషనరేట్ పోలీస్ అధికారుల సంఘం అధ్యక్షులు బోర్లాకుంట పోచలింగం పాల్గొన్నారు.

## ఎల్లారెడ్డిపేటలో వ్యాపారుల నిరసన

**ఎల్లారెడ్డిపేట, ఆగస్టు 22 (ప్రజాజ్యోతి)**



ఓయూ జేఏసీ పిలుపు మేరకు నిర్వహించిన “మార్వాడీ హటావో-తెలంగాణ బచావ్” కార్యక్రమంలో భాగంగా ఎల్లారెడ్డిపేట మండల వ్యాపారవేత్తలు ఈరోజు నిరసన తెలిపారు.ఈ సందర్భంగా వారు తాసి ల్దార్ కార్యాలయం వద్ద ఫ్లెక్సీలు ప్రదర్శించి, కార్యాలయాన్ని ముట్టడిం చారు. అనంతరం తాసిల్దార్‌కు వినతిపత్రాన్ని సమర్పించారు. వ్యాపారవేత్తలు మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్రంలో మార్వాడీలు పలు రంగాల్లో వ్యాపారాలు నిర్వహిస్తూ స్థానిక వ్యాపారులకు తీవ్ర ఇబ్బందులు కలిగిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. బంగారం, వెండి, రాగి, ఇత్తడి, ఇనుము, ఫర్నిచర్, ఎలక్ట్రానిక్స్ వంటి రంగాల్లో నాణ్యతలేని డూప్లికేట్ వస్తువులు సరఫరా చేస్తూ ప్రజలను మోసం చేస్తున్నారని ఆరోపించారు. ప్రభుత్వం తక్షణమే జోక్యం చేసుకుని మార్వాడీల వ్యాపారాలపై ప్రత్యేక చర్యలు తీసుకోవాలని, తెలంగాణ వ్యాపారులను రక్షించాలని వారు డిమాండ్ చేశారు.

## రాజా బహదూర్ వెంకట రామారెడ్డి జయంతి వేడుకలు

**ఎల్లారెడ్డిపేట, ఆగస్టు 22 (ప్రజాజ్యోతి)**



రాజన్న సిరిసిల్ల జిల్లా రెడ్డి సంక్షేమ సంఘం అధ్యక్షులు గుండారపు కృష్ణారెడ్డి మరియు పాలకవర్గం ఆధ్వర్యంలో జిల్లా రెడ్డి సంఘం కార్యాలయంలో రాజా బహదూర్ వెంకట రామారెడ్డి గారి జయంతి సందర్భంగా ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, నిజాం ప్రభుత్వంలో ఏడు తరాల రాజుల రాజ్యపాలనలో కొత్వాల్ పదవిలో నియమితులైన మొదటి హిందువు రెడ్డి బిడ్డ వెంకట రామారెడ్డి గారే అని గుర్తుచేశారు. కొత్వాల్‌గా పనిచేసిన సమయంలో అసాంఘిక కార్యకలాపాలను అద్దుకుని, ధైర్యంగా నిలిచి, తక్కువ కాలంలోనే అపారమైన పేరు, ప్రఖ్యాతులు సంపాదించారని పేర్కొన్నారు. అలాగే పేద రెడ్డి పిల్లల శ్రేయస్సే ధ్యేయంగా తీసుకుని, వారికి విద్య, వసతి అందించేందుకు విద్యా సంస్థలు, వసతి గృహాలు స్థాపించిన మొట్టమొదటి ప్రజాబం ధువుగా నిలిచారని అన్నారు. ఆయన విశేష సేవలను గుర్తించి నిజాం ప్రభుత్వం "రాజా బహదూర్" బిరుదుతో సత్కరిం చిందని కొనియాడారు. ఈ కార్యక్రమంలో జిల్లా కోర్ కమిటీ సభ్యులు ఎడమల తిరుమలరెడ్డి, ఉపాధ్యక్షులు ఎగుమామిడి కృష్ణారెడ్డి, సంయుక్త కార్యదర్శి ఏమిరెడ్డి కనకా రెడ్డి, కోశాధికారి ఏడుమల హనుమంతరెడ్డి, ఎగ్జిక్యూటివ్ మెంబర్స్ ప్రేమ్ సాగర్ రెడ్డి, కంకణాల శ్రీనివాస్ రెడ్డి, కంది భాస్కర్ రెడ్డి, అబ్బాడి తిరుపతిరెడ్డి, జిల్లా యూత్ అధ్యక్షులు భూపాల్ రెడ్డి, తంగళ్ళపల్లి రెడ్డి సంఘం అధ్యక్షులు వేసి రెడ్డి రామ్ రెడ్డి, రెడ్డి సంఘం నాయకులు ఉప్పల లక్ష్మారెడ్డి, అబ్బాడి అనిల్ రెడ్డి, రాగిపెల్లి కృష్ణారెడ్డి, కొండం రమణారెడ్డి తదితరులు పాల్గొని నివాళులు అర్పించారు.

## వృద్ధాశ్రమములో అనాధ వృద్ధురాలి అంత్యక్రియలు




**తంగళ్ళపల్లి ఆగస్టు 22 (ప్రజాజ్యోతి)**

తంగళ్ళపల్లి మండలంలోని ఓబులాపురం గ్రామంలో అమ్మ అనాధ వృద్ధాశ్రమం ఆధ్వర్యంలో అంత్యక్రియలు జరిపించారు వివరాల్లోకి వెళితే కూకట్ల (మల్లపల్లి) రాజవ్వ లింగయ్య వయసు 73 సం వివాహమైన పిదప భర్త ను వదిలి తల్లి వారి ఇంటివద్ద ఉండి తంగళ్లపల్లి పద్మ నగర్ లో చాలా కాలం పారిశుద్ధ కార్మికురాలిగా పనిచేసింది గత సంవత్సర క్రితం ఆరోగ్యం లోపించిగావారి బంధువులు విబేదాల కారణంగా బతికి ఉండగానే స్మశాన వాటికలో వేశారు జిల్లా కలెక్టర్ ఆదేశాలతో జిల్లా సంక్షేమ అధికారి ఆధ్వర్యంలో హైదరాబాదులోని గాంధీ హాస్పిటల్ వైద్య సేవలు అందించారు తర్వాత పోషణ బాధ్యత వారి బంధువులు సహకరించకపోవడంతో తంగళ్ళపల్లి మండలం ఓబులాపూర్ గ్రామంలోని అమ్మ అనాధ వృద్ధాశ్రమం నిర్వహించు గడ్డం తిరుమల శ్రీనివాసు చేర్పించడం జరిగింది సంవత్సరం పాటు ఆరోగ్యంగా ఉన్న రాజమ్మ గతవారం రోజుల క్రితం అనారోగ్యానికి లోనై గురువారం రోజు సాయంత్రం 6 గంటల కు స్వర్గస్తురాలు అయినారు ఇట్టి సమాచారాన్ని వారి బంధువులకు తెలియపరచి జిల్లా సంక్షేమ అధికారి గారికి సంబంధిత తంగళ్లపల్లి ఎస్సై గారికి గ్రామ కార్యదర్శి గారికి సమాచారాన్ని అందించడం జరిగిందని .రాజమ్మ దహన సంస్కారాలు అమ్మ అనాధ వృద్ధాశ్రమం ఆధ్వర్యంలో గడ్డం తిరుమల శ్రీనివాస్ వారు రాజమ్మ అంత్యక్రియలు నిర్వహించారు ఇట్టి కార్యక్రమం లోగడ్డం కృష్ణవంశీ దిలీప్ కుమార్ గడ్డం పురుషోత్తం కనకమ్మ గ్రామ పంచయితీ సిబ్బంది రాజమ్మ బంధువులు మేనల్లుడు తిరుపతి తంగళ్లపల్లి మరియు మల్లపల్లి గ్రామ కులస్తులు పాల్గొన్నారు

# జనహిత పాదయాత్ర కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి

**భారీగా కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు తరలిరావాలి**

**కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ ఇన్చార్జి వెలిచాల రాజేందర్ రావు**



**కరీంనగర్ బ్యూరో,ఆగస్టు 22,(ప్రజాజ్యోతి)**

ఈనెల 24వ తేదీన చొప్పదండి నియోజకవర్గం లో కాంగ్రెస్ పార్టీ వ్యవహారాల ఇన్చార్జి మీనాక్షి నటరాజన్ పిసిసి అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ చేపట్టనున్న జనహిత పాదయాత్ర కార్యక్రమాన్ని కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు భారీగా తరలివచ్చి విజయవంతం చేయాలని కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ ఇన్చార్జి వెలిచాల రాజేందర్ రావు పేర్కొన్నారు. కరీంనగర్ నియోజకవర్గంలోని ప్రతి డివిజన్.. మండలం నుంచి కాంగ్రెస్ పార్టీ నాయకులు, మాజీ కార్పొరేటర్లు, మాజీ కౌన్సిలర్లు, పార్టీ శ్రేణులు, కార్యకర్తలు, మాజీ ప్రజాప్రతినిధులు పెద్ద ఎత్తున జనహిత పాదయాత్ర కార్యక్రమానికి తరలిరావాలని రాజేందర్ రావు కోరారు. శుక్రవారం కొత్తపల్లిలోని వెలిచాల ప్రజా కార్యాలయంలో కాంగ్రెస్ ముఖ్య నాయకులు, మాజీ కార్పొరేటర్లు, ఇతర నాయకులతో జనహిత పాదయాత్ర విజయవంతం పై రాజేందర్ రావు సమీక్ష సమావేశం నిర్వహించారు. ప్రతి డివిజన్ నుంచి భారీగా కార్యకర్తలను, పార్టీ శ్రేణి తరలించాలని నిర్ణయించారు. అదేవిధంగా కరీంనగర్ రూరల్ మండలం కొత్తపల్లి మండలం నుంచి పెద్ద ఎత్తున తరలిరావాలని రాజేందర్ రావు సూచించారు. కాంగ్రెస్ పార్టీ వ్యవహారాల ఇన్చార్జి మీనాక్షి నటరాజన్, పిసిసి అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్, మంత్రులు పొన్నం ప్రభాకర్, శ్రీధర్ బాబు అడ్లూరి లక్ష్మణ్ కుమార్, విప్ ఆది శ్రీనివాస్, ఎమ్మెల్యేలు ఇతర ముఖ్య నాయకులు పాల్గొంటారని తెలిపారు. ఈ పాదయాత్రను నాయకులు అత్యంత ప్రతిష్టాత్మకంగా తీసుకొని విజయవంతమయ్యేలా కృషి చేయాలని సూచించారు. తాను కరీంనగర్ ప్రజలకు ఎల్లవేళలా అందుబాటు లో ఉంటానని, వారి కష్టసుఖాల్లో పాలుపంచుకుంటా నని రాజేందర్రావు స్పష్టం చేశారు. అందుకోసమే మీకోసం నేను ఉన్న అనే నినాదంతో ముందుకెళ్తున్నానని పేర్కొన్నారు. కరీంనగర్ ప్రజలు తనకు అండగా నిలవాలనీ, ప్రజల సమస్యల పరిష్కారానికి శక్తియుక్తుల కృషి చేస్తానని రాజేందర్ రావు పేర్కొన్నారు. మా నాన్న జగపతిరావు అడుగుజాడల్లో నడుస్తూ కరీంనగర్ ప్రజలకు సేవ చేస్తానని, ప్రజలకు ఏ కష్టం వచ్చినా తీర్చడానికి అందుబాటులో ఉంటానని తెలిపారు. అదేవిధంగా గణపతి నవరాత్రోత్సవాలను ప్రశాంతమైన వాతావరణంలో భక్తిశ్రద్ధల మధ్య జరుపుకోవాలని రాజేంద్ర రావు సూచించారు.నవరాత్రోత్సవాలను అంగరంగ వైభవంగా నిర్వహించాలని పేర్కొన్నారు. ప్రతి వాడవాడనా గణపతి నవరాత్రోత్సవాలను శాంతియుత వాతావరణం లో ఘనంగా జరుపుకోవాలని రాజేంద్ర రావు కోరారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ నాయకులు మల్లికార్జున రాజేందర్, అర్ష మల్లేశం ఆకుల నరసన్న, వైద్యులు అంజన్ కుమార్, మాచర్ల ప్రసాదు గంట శ్రీనివాసు,కోటగిరి భూమా గౌడ్, కర్ర రాజశేఖర్, రామ్ రెడ్డి, పత్తేమ్ మోహన్ గుమ్మడి రాజకుమార్, అటపు వేణు, మీసా రమాదేవి, నిర్మల సబిత ఇతర నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# మనమంతా హిందువులం..మనమంతా సోదరులం..

**విజయవంతంగా కొనసాగిన ఎస్సీ కులాల, సంచార తెగల ఆత్మీయ సమ్మేళనం**

**కరీంనగర్ బ్యూరో, ఆగస్టు 22, (ప్రజాజ్యోతి)**



సామాజిక సమరసత వేదిక, జాతీయ ఎస్సీ రిజర్వేషన్ పరిరక్షణ సమితి ఆధ్వర్యంలో శుక్రవారం రోజున కరీంనగర్ పట్టణంలోని వైశ్య భవనంలో ఎస్సీ కులాల, సంచార తెగల ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమం జరిగింది. మనమంతా హిందువులం మనమంతా సోదరులం అనే నినాదంతో ప్రోగ్రాం విజయవంతంగా నిర్వహించారు.ఇట్టి కార్యక్రమంలో సామాజిక సమరసత వేదిక అఖిలభారత సమరసత కన్వీనర్ శ్యాం ప్రసాద్ సామాజిక సమసరసత వేదిక అఖిలభారత కళా ప్రముఖ అప్పాల ప్రసాద్ లు ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు.ఎస్సి లోని 59 కులాల వాళ్ళు ఏదో ఒక సందర్భంలో కలుస్తూ ఉండటం వల్ల, సమరసతా భావం వెల్లి విరుస్తుందన్నారు.ఎస్ సి లు,ఇతర కులాల వారి మధ్య అంతరాలు తొలగిపోవాలని ఆశించినట్లుగానే,ఎస్ సి కులాల మధ్య అసమానతలు తొలగించేందుకు కృషి చేయాలన్నారు. కులం పేరుతో పరిహాసాలు ఆడొద్దని,ఎక్కువ తక్కువ భేదాలు చూపొద్దని,ఇంట్లో కుటుంబ సభ్యులకు కూడా ఉపయోగించే పదాల విషయంలో జాగ్రత్తలు చెప్పాలని,కష్ట సుఖాల్లో భాగస్వాములు కావాలని కోరారు.ఈ సందర్భంగా బెడ ,బుడగ జంగం,మాల జంగం,మోచి,వాల్మీకి, మాదిగ,మాల,గోసంగి,నేతకాని, మిథుల అయ్యవార్లు, .చిందు,.పెద్దమ్మల వాళ్ళు,.మాష్టి మొదలైన కుల పెద్దలకు సన్మానం చేశారు. ఇట్టి ప్రోగ్రాంలో సమరసతా వేదిక రాష్ట్ర కార్యదర్శి పి రామారావు,ఎస్ సి రిజర్వేషన్ పరిరక్షణ సమితి అధ్యక్షులు దావు సంతోష్, జిల్లా అధ్యక్షులు తుమ్మల రమేష్ రెడ్డి, ఎస్ సి పరిరక్షణ సమితి కార్యదర్శి కల్లేపల్లి లక్ష్మణ్ పాల్గొన్నారు.

# పి.ఎం.కే.ఎస్.వై ప్రతిపాదనలు 3 రోజులలో అందించాలి : కలెక్టర్ సందీప్ కుమార్ ఝ

**ప్రధాన మంత్రి కృషి సించాయే యోజన 3.0 ప్రతిపాదనల పై రివ్యూ నిర్వహించిన జిల్లా కలెక్టర్**



**రాజన్న సిరిసిల్ల, ఆగస్టు 22:, ( ప్రజాజ్యోతి)**

పి.ఎం.కే.ఎస్.వై ప్రతిపాదనలు 3 రోజులలో అందించాలని జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ తెలిపారు.శుక్రవారం జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని మినీ సమావేశ మందిరంలో ప్రధాన మంత్రి కృషి సించాయే యోజన 3.0 ప్రతిపాదనల పై సంబంధిత అధికారులతో రివ్యూ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ మాట్లాడుతూ జిల్లాలో ఉన్న 255 గ్రామ పంచాయతీ పరిధిలో క్లస్టర్ వాటర్ షెడ్ నిర్మాణానికి కేంద్ర ప్రభుత్వ నిర్దేశించిన మార్గదర్శకాల ప్రకారం క్రైటిరియా, వేయిటేజ్ ఎంపిక చేయాలని అన్నారు. ప్రతి నీటి చుక్కను సమర్థవంతంగా వినియోగించుకుంటూ పంట పొలాలకు సాగు నీరు అందించాలనే లక్ష్యంతో కేంద్ర ప్రభుత్వంలిహర్ కేత్ కో పానీలి నినాదంతో ప్రధాన మంత్రి కృషి సించాయే యోజన 3.0 పథకం ప్రవేశ పెట్టిందని అన్నారు.గ్రామాల్లో ప్రధాన మంత్రి కృషి సించాయే యోజన 3.0 క్రింద నూతన ప్రతిపాదనలు శాఖల వారీగా 3 రోజులలో తయారు చేసి డి.ఆర్.డి.ఏ కు అందించాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ సమావేశంలో జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి శేషాద్రి, సిపిఓ మల్లేశం, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి అఫజలి బేగం, జిల్లా హార్టికల్చర్ అధికారి లత సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.